ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com



RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు





SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 104 మంగళవారం 31 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 104 Tuesday 31 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


# ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దేశంలో రైతుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ కనీస మద్దతు ధర చట్టం తెచ్చిందన్న రేవంత్‌రెడ్డి
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి
- పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్న సీఎం
- నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే అని పేర్కొన్నారు
- తెలంగాణ రాష్ట్రంలో 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్దిపొందుతున్నారని వివరించారు
- భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 30 :**
హైడ్రా, ఈగల్ తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో రైతుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తెచ్చిందని వెల్లడించారు. ప్రజల ఆకలిని సొమ్ము చేసుకునే వాళ్లను నియంత్రించడానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.
**మాఫియా పెరిగిపోయింది :** రూపాయి కిలో బియ్యం పథకం - మిగతా 2 లో

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేసిన మండలి చైర్మన్



- పొంగులేటి వ్యవహారంపై మండలిలో చర్చకు పట్టుబట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు
- పోడియం వద్దకు దూసుకెళ్లి రచ్చ చేసిన వైనం
- బీఆర్ఎస్ సభ్యులపై మండలి చైర్మన్ ఆగ్రహం
- సీట్లలోకి వెళ్లాలని బీఆర్ఎస్ సభ్యులను పదేపదే కోరిన చైర్మన్
- బీఆర్ఎస్ సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేసిన చైర్మన్

**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 30 :**
తెలంగాణ శాసనమండలిలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ నుంచి సస్పెండ్ - మిగతా 2 లో


2 లో

## 'హేట్ స్పీచ్' బిల్లు ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'హేట్ స్పీచ్' బిల్లుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే ఈ చట్టం తెస్తున్నారని ఆరోపణ
- బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా, దుర్వినియోగానికి ఆస్కారం కల్పిస్తాయన్న కేటీఆర్

## ఎయిర్‌పోర్టుల్లో చౌక ధరలకే ఫుడ్.. రూ.10కే టీ, రూ.20కే స్నాక్స్

- దేశవ్యాప్తంగా మరో 11 విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రి కేఫ్‌లు ప్రారంభం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా వర్చువల్ ప్రారంభోత్సవం
- ఈ కేఫ్‌లలో రూ.10కే టీ, వాటర్ బాటిల్, రూ.20కే స్నాక్స్
- స్థానిక రుచులకు ప్రాధాన్యత.. ప్రయాణికుల నుంచి ప్రశంసలు



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 30 :**
విమాన ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. విమానాశ్రయాల్లో అధిక ధరలకు చెక్ పెడుతూ, ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అత్యంత చౌక ధరలకే అందించేందుకు ఏర్పాటు చేసిన "ఉడాన్ యాత్రి కేఫ్"ల సేవలను మరింత విస్తరించింది. తాజాగా దేశంలోని మరో 11 విమానాశ్రయాల్లో ఈ కేఫ్‌లను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కేఫ్‌లలో టీ, కాఫీ, సమోసా, వాటర్ బాటిల్ వంటివి కేవలం రూ.10 నుంచే లభించనున్నాయి.రాజ్‌కోట్ విమానాశ్రయం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి, ఈ కేఫ్‌లతో పాటు దేశవ్యాప్తంగా - మిగతా 2 లో

## రూ.404 కోట్ల ఆస్తులు, ఖరీదైన కార్లు

- అఫిడవిట్‌లో పేర్కొన్న విజయ్
- తన వద్ద రూ.2 లక్షలు, భార్య వద్ద రూ.1 లక్ష నగదు రూపంలో ఉన్నట్లు వెల్లడి
- బీఎండబ్ల్యూ, టయోటా కార్లు ఉన్నట్లు తెలిపిన విజయ్
- రూ.1.20 కోట్ల విలువైన బంగారం ఉందని పేర్కొన్న విజయ్


2 లో

# దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన

- 'సహజీవన జంటలకు' కూడా కుటుంబ హోదా
- 2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన జనగణన ప్రక్రియ
- ఈసారి జనాభా లెక్కల్లో సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల మార్పు
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసలైన జనాభా లెక్కల సేకరణ
- జనాభా లెక్కల కోసం 33 ప్రశ్నలతో ప్రశ్నావళి సిద్ధం
- పౌరులు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సదుపాయం



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 30 :**
భారతదేశ జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. 2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన 16వ జనగణన ప్రక్రియ ఈ ఏడాది ఏప్రిల్ 1న ప్రారంభం కానుంది. ఈసారి జనాభా లెక్కల్లో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలను సవరించారు. ఇందులో భాగంగా, చాలా కాలంగా కలిసి ఉంటున్న సహజీవన జంటలను ఇకపై 'కుటుంబం'గా గుర్తించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ఈరోజు వివరాలను వెల్లడించారు.
రెండు దశల్లో జనగణన:
తొలి దశ (ఏప్రిల్ 1 నుంచి): ఈ దశలో 'గృహ గణన' (ఇళ్ల జాబితా) చేపడతారు. అధికారులు మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికీ వెళ్లి గృహాల వివరాలను సేకరిస్తారు.
రెండో దశ (వచ్చే ఏడాది ఫిబ్రవరి): ఈ దశలో - మిగతా 2 లో


2 లో

## ఏపీ పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టు కీలక నేత

- పోలీసుల ముందు లొంగిపోయిన మావో నేత చెల్లూరు నారాయణరావు అలియాస్ సోమన్న
- ఏవోబీ ప్రాంతంలో దశాబ్దాల పాటు ఆయనది కీలక పాత్ర
- మావోయిస్టుల లొంగుబాటుకు నేటితో ముగుస్తున్న డెడ్ లైన్


# ఇది మా మత్స్య సంపద


2 లో

- ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- బహిరంగ సభకు హాజరైన సీఎం చంద్రబాబు
- పొరుగు రాష్ట్రాల జాలర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడి
- నెల్లూరు తీర ప్రాంతానికి తక్షణం రెండు గస్తీ బోట్లు మంజూరు
- స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడాలని కలెక్టర్లకు ఆదేశాలు

# 2029కి అందరికీ ఇళ్లు

- 21 నెలల్లోనే రెండోసారి పంపిణీ
- రెండున్నర లక్షల మంది పేదలతో గృహ ప్రవేశం చేయించిన చంద్రబాబు
- నాయుడుపేట వేదికగా పేదలకు ఇళ్ల పంపిణీ చేసిన చంద్రబాబు
- తన జన్మ ధన్యమైందంటూ ముఖ్యమంత్రి భావోద్వేగం
- పేదల కుటుంబాలు గౌరవప్రదమైన ఇళ్లలో ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- తిరుపతి జిల్లాలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేత




**వార్త సంధ్య, అమరావతి, మార్చి 30 :**
ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ 2029 నాటికి ఇల్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలనేదే కూటమి సర్కార్ సంకల్పమని తెలిపారు. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరులో టిడ్కో గృహాల గృహ ప్రవేశ కార్యక్రమంలో సీఎం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించారు. టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన - మిగతా 2 లో

# సంపాదకీయం

## జనహితం లేని సుందరీకరణ!



మూసీ అభివృద్ధికి ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపాదించిన లక్షన్నర కోట్ల రూపాయల భారీ బడ్జెట్ అనేక అనుమానాలకు తావిస్తోంది. 'నమామి గంగే' వంటి భారీ ప్రాజెక్టుకు కొన్ని వందల కిలోమీటర్లకు రూ.42వేల కోట్లు ఖర్చవుతుంటే, కేవలం 55కి.మీ మూసీ నదికి లక్షన్నర కోట్లు ఎందుకు?మూసీ నది హైదరాబాద్ చరిత్రలో ఒక భాగం. ఇది నగర ఆత్మకు ప్రతిబింబం. ఈ నదిని పునరుజ్జీవింపజేయాలనే ఆకాంక్ష అందరిలోనూ ఉంది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన 'మూసీ సుందరీకరణ' ప్రాజెక్టు నగరంలో తీవ్ర చర్చకు, ఆందోళనకు దారితీస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నగర మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మూసీని అభివృద్ధి చేయడానికి రూ.16,000 కోట్ల వ్యయంతో ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ ప్రణాళికలో భాగంగా ఉప్పల్, నాగోల్ ప్రాంతాల్లో సుమారు ఆరు కిలోమీటర్ల మేర ఒక్క ఇంటిని కూడా కూల్చకుండా, పర్యావరణానికి హాని కలగకుండా సుందరీకరణను విజయవంతంగా పూర్తి చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపాదించిన లక్షన్నర కోట్ల రూపాయల భారీ బడ్జెట్ అనేక అనుమానాలకు తావిస్తోంది. 'నమామి గంగే' వంటి భారీ ప్రాజెక్టుకు కొన్ని వందల కిలోమీటర్లకు రూ.42వేల కోట్లు ఖర్చవుతుంటే, కేవలం 55కి.మీ. మూసీ నదికి లక్షన్నర కోట్లు ఎందుకు? కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం లక్షన్నర కోట్లు వెచ్చించి మూసీనది సుందరీకరణ చేస్తామంటే ప్రజలు ఏ విధంగా స్వీకరిస్తారో ఊహించలేకపోతున్నదా? బాధితుల ఇళ్ల విషయంలో కఠిన వైఖరి ప్రదర్శిస్తూ, మంత్రుల ఇళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అపార్ట్‌మెంట్ల విషయంలో మాత్రం బఫర్ జోన్ నిబంధనల అమలును సడలించటం ప్రభుత్వ ద్వంద్వ ప్రమాణాలను ఎత్తిచూపుతున్నది.ఇది సుందరీకరణ కంటే 3,300 ఎకరాల భూమి సేకరణ లక్ష్యంగా జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని భూముల విలువ లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని, ఈ భూములపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కన్నేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఒకవేళ ఇదంతా నగరం కోసం, మూసీ ప్రక్షాళన కోసం చేస్తున్న పనే అయితే, గత ప్రభుత్వం రూపొందించిన రూ.16,000 కోట్ల ప్రణాళికను అమలు చేయడంలో ఉన్న ఇబ్బందేమిటి? ఆ మోడల్ ఎందుకు పనికిరాదు?గతంలో సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో నదీగర్భంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న మురికివాడల వారిని స్థానభ్రంశం చెందించి, మెరుగైన ఇండ్లు నిర్మించి ఇచ్చారు. నదీ గర్భం నుంచి సేకరించిన 202 హెక్టార్ల భూమిలో 14 శాతం భూమిని మాత్రమే ప్రైవేట్ డెవలపర్లకు అమ్మి, వచ్చిన ఆదాయంతో ప్రాజెక్టు ఖర్చులను భరించారు. ప్రభుత్వంపై ఒక్క రూపాయి భారం పడకుండా ఆ ప్రాజెక్టు మొదటి దశను (11 కిలోమీటర్లు) పూర్తి చేశారు. పుణె నగరవాసుల చిరకాల స్వప్నమైన 'ముల్లా-ముత్తా రివర్ ఫ్రంట్' ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.4,727 కోట్లు. 44 కిలోమీటర్ల మేర చేపడుతున్న ఈ ప్రాజెక్టు నిర్మాణం 11 విడతల్లో జరగనున్నది. ఈ ప్రాజెక్టులో ప్రధాన అభివృద్ధి పనులు, పాదచారుల కోసం వాకింగ్ ట్రాక్స్, సైక్లింగ్ ట్రాక్‌లతో పాటు నది పొడవునా పచ్చదనం వెల్లివిరిసేలా భారీ స్థాయిలో 'దేవ్రాయ్' (పట్టణ అడవులు) నిర్మిస్తున్నారు. కాలానుగుణంగా వచ్చే వరదలను తట్టుకునేలా బహుళ అంచెల 'గాబియన్' (+ఖఎఱశీఅ) టెర్రస్‌లను శాస్త్రీయంగా రూపొందిస్తున్నారు. ఇక మన మంత్రుల బృందం పర్యటించిన సీయో నగరంలోని రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పొడవు 10.9 కిలోమీటర్లు. నది ప్రవాహం, ఇరువైపులా నడక దారులతో కలిపి దీని వెడల్పు 20 నుండి 80 మీటర్ల వరకు ఉంటుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సుమారు రూ.3,100 కోట్ల వ్యయంతో పూర్తి చేశారు.కానీ ఇక్కడ మూసీ ప్రాజెక్ట్ విషయంలో బఫర్ జోన్ పరిధిని పెంచి ఆధునికంగా నిర్మించుకున్న గృహాలు అన్నింటినీ తొలగించి వేసే పనికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొనడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతున్నది. సుమారు 3300 ఎకరాల భూమిని సేకరించాలనుకోవడంతోనే ఇక్కడ సమస్య మొదలైంది. ఏ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులకూ ఇంత మొత్తంలో భూమి సేకరణ జరగలేదు. అంత భూమి సేకరించి వారు నిర్మించబోయే వ్యాపార సామ్రాజ్యం కోసం ఇక్కడి ప్రజలు తమ భూములను ఇండ్లను వదులుకోవాలనడం గర్హనీయం.ఇప్పటికే ఈ ప్రాజెక్టు పట్ల పర్యావరణవేత్తలు, రాజకీయవేత్తలు తమ అభ్యంతరాలు తెలిపిన నేపథ్యంలో సమస్య తీవ్రతను గుర్తించి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కోణాలను పక్కన పెట్టి తక్కువ ఖర్చుతో కూడిన ప్రణాళికలను అమలు చేయాలి. బాధితులతో చర్చలు జరిపి, మధ్యే మార్గాన్ని వెతకాలి.

## ఏపీ పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టు కీలక నేత


**మొదటిపేజీ తరువాయి -** దేశవ్యాప్తంగా మావోయిజం నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న వేళ, మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రా-ఒడిశా బోర్డర్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, పార్టీలో కీలక వ్యూహకర్తగా ఉన్న చెల్లూరు నారాయణరావు అలియాస్ సోమన్న ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామం ఏవోబీ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికిని దాదాపు లేకుండా చేసినట్లయ్యిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నారాయణరావు ప్రస్థానం పీపుల్స్ వార్ కాలం నుంచే ప్రారంభమైంది. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ పలు కీలక హోదాల్లో పనిచేశారు. ఏవోబీ ప్రాంతంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంలో, రిక్రూట్‌మెంట్లు చేపట్టడంలో ఆయనది కీలక పాత్ర. అటవీ ప్రాంతంలో దశాబ్దాల కాలం పాటు గెరిల్లా పోరాటంలో ఆరితేరిన సోమన్న లొంగుబాటును ఏపీ డీజీపీ త్వరలోనే అధికారికంగా ధ్రువీకరించనున్నారు. గత ఏడాది కాలంగా ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల కోటలను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, 2026 మార్చి 31 (రేపు) నాటికి దేశంలో మావోయిజాన్ని పూర్తిగా అంతం చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్దేశించిన లక్ష్యం దిశగా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ గడువు ముగియడానికి కేవలం కొన్ని గంటల ముందే అత్యంత కీలక నేత సోమన్న లొంగిపోవడం గమనార్హం.

## దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన

**మొదటిపేజీ తరువాయి -** అసలైన జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది.

జనగణన కోసం కేంద్రం ప్రత్యేకంగా 33 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని సిద్ధం చేసింది. ఇందులో కుటుంబ యజమాని వివరాలు, కులం, కమ్యూనిటీతో పాటు ఇంట్లోని వసతులపై ఆరా తీయనున్నారు. ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్ నుంచి కారు వరకు), టీవీ, రేడియో వంటి గృహోపకరణాలపై ప్రశ్నలు ఉంటాయి. తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వినియోగం, వంటగది సౌకర్యాలు, వినియోగించే ఇంధనం మరియు తృణధాన్యాల వాడకం వంటి వివరాలను సేకరిస్తారు.ఈసారి జనగణనలో మరో విశేషం ఏమిటంటే, పౌరులు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే (ూవశ్రీట జుఅబవెవతీఖఅశీఅ) అవకాశాన్ని కేంద్రం కల్పించింది. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరుగుతుంది. చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు సేకరించగా, దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న ఈ ప్రక్రియపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఈ గణాంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, నిధుల కేటాయింపులకు అత్యంత కీలకం కానున్నాయి.

## రూ.404 కోట్ల ఆస్తులు, ఖరీదైన కార్లు



**మొదటిపేజీ తరువాయి -** రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులను రూ.404.58 కోట్లుగా చూపించారు. అఫిడవిట్ ప్రకారం ఆయన ఆస్తులు మొత్తం రూ. 4,04,58,57,196గా ఉంది. బ్యాంకు డిపాజిట్లు, పెట్టుబడులు, వాహనాలు, ఇతర చరాస్తులతో సహా ఆయన ఆర్థిక వివరాలను ఈ అఫిడవిట్‌లో వివరంగా పొందుపరిచారు.తన వద్ద నగదు రూపంలో రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్డ్ డిపాజిట్ల రూపంలో రూ.388 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్‌ఫైర్ వంటి ఖరీదైన కార్లతో పాటు ఇతర ఆటోమొబైల్స్, ద్విచక్ర వాహనాలు కూడా ఉన్నాయని పొందుపరిచారు. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు.తన వద్ద 883 గ్రాముల బంగారం, దాని విలువ రూ.1.20 కోట్లు ఉంటుందని వెల్లడించారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు వెల్లడించారు. తనవద్ద ఉన్న స్థిరాస్తుల్లో తాను కొన్నవాటితో పాటు, వారసత్వంగా వచ్చినవి కూడా ఉన్నాయని వెల్లడించారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అద్దె తన ప్రధాన ఆదాయవనరు అని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 184.53 కోట్ల ఆదాయం ఆర్జించినట్లు విజయ్ పేర్కొన్నారు.

# 2029కి అందరికీ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి -** పార్కు, వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో 2 లక్షల 50 వేల 893 గృహాలను ప్రభుత్వం అందించింది. జీ+3 విధానంతో సకల హంగులు, పూర్తి నాణ్యతతో ఈ ఇళ్లను నిర్మించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, అనగాని, పార్థసారథి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 2.50 లక్షల మంది గృహప్రవేశాలు జరుగుతున్నాయంటే చరిత్ర అని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇది రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని వెల్లడించారు. పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. 2029 వరకు ఇళ్లు లేని వారి ఇల్లు నిర్మించి ఇస్తామని తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. మొత్తం డిసెంబర్‌లోపు 10 లక్షల ఇళ్లు పేదలకు కట్టించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు."రూ.174 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తాం. గత ప్రభుత్వ నేతలు అర్బన్




కింద కేంద్రం ఇచ్చిన డబ్బులు దుర్వినియోగం చేశారు. అలానే గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం యత్నించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేదలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. చరిత్రలో వైఎస్సార్సీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదు. వీలైతే మంచి చేయాలి విధ్వంసం పనికిరాదు. నాలుగోసారి సీఎంగా పని చేస్తున్నానంటే ఇది ప్రజాభిమానం. ప్రజలను కించపరిచేలా దుష్ప్రచారాలు చేస్తే సహించం."- చంద్రబాబు, ముఖ్యమంత్రి

**ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం:** కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని అలానే స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా పోలవరాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. అనకాపల్లిలో స్టీల్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని దాని ద్వారా లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతామని సీఎం చంద్రబాబు అన్నారు.సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని అలానే సాంకేతికత ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అమరావతి రాజధానిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపామని చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుడుతున్నానని బాగా పనిచేసిన అధికారిని అభినందిస్తానని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లోనే అడుగుతానని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఇది మా మత్స్య సంపద

**మొదటిపేజీ తరువాయి -**

ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. నేడు నాయుడుపేటలో ఇళ్ల పంపిణీ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం, పొరుగు రాష్ట్రాల జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ విధానం వల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యగా నెల్లూరు తీర ప్రాంత పరిరక్షణ కోసం రెండు ప్రత్యేక గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీర ప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యతను నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి. తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వచ్చి మన జలాల్లో చేపలు పట్టుకోవడానికి వీల్లేదు. వారిని ఇక్కడికి రానివ్వకుండా కట్టడి చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.గతంలో తీర ప్రాంత నిఘా కోసం తాము 20 బోట్లను ఏర్పాటు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని, ఫలితంగా 12 బోట్లు నాశనమయ్యాయని ఆయన ఆరోపించారు. మత్స్యకారులకు అన్యాయం జరగకుండా చూడటం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు.ఇదే సభలో మత్స్యకారుల సంక్షేమానికి తీసుకుంటున్న మరిన్ని చర్యలను కూడా సీఎం వివరించారు. చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని "మత్స్యకార సేవ" పథకం ద్వారా రూ.20 వేలకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.29 లక్షల కుటుంబాలకు రూ. 259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవోను కూడా రద్దు చేశామని గుర్తుచేశారు.

## ఎయిర్‌పోర్టుల్లో చౌక ధరలకే ఫుడ్.. రూ.10కే టీ, రూ.20కే స్నాక్స్

**మొదటిపేజీ తరువాయి -** 57 విమానాశ్రయాల్లో ప్రయాణికులకు ఉపయోగపడే పలు ఇతర సౌకర్యాలను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. కొత్తగా ప్రారంభించిన ఉడాన్ యాత్రి కేఫ్‌లలో లక్నో, పాట్నా, రాజ్‌కోట్, జమ్మూ, శ్రీనగర్, జైపూర్, ఇండోర్ వంటి కీలక విమానాశ్రయాలు ఉన్నాయి. వీటితో పాటు డిజి యాత్ర, ఉచిత వైఫై సేవలు, ప్రయాణికుల కోసం ఉచిత గ్రంథాలయం 'ఫ్లైబ్రరీ', పిల్లల కోసం ప్రత్యేకంగా 'కిడ్స్ జోన్' వంటి సౌకర్యాలను కూడా ప్రారంభించారు. స్థానిక స్వయం సహాయక బృందాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు 'అవ్సార్' (ూూఎూూ=) ఔట్‌లెట్లను కూడా తెరిచారు.

**అందుబాటు ధరలు.. స్థానిక రుచులు**

ఈ ఉడాన్ యాత్రి కేఫ్‌లలో ధరలు చాలా అందుబాటులో ఉంటాయి. సాధారణంగా టీ రూ.10, వాటర్ బాటిల్ రూ.10, కాఫీ రూ.20, స్నాక్ రూ.20, స్వీట్ ఆఫ్ ది డే రూ.20కి లభిస్తుంది. ఈ కేఫ్‌ల మెనూలో మరో ప్రత్యేకత ఏమిటంటే, ఆయా ప్రాంతాల స్థానిక రుచులకు ప్రాధాన్యత ఇవ్వడం. ఉదాహరణకు పుణె ఎయిర్‌పోర్టులో వడా పావ్, చెన్నైలో వడై, కోయంబత్తూరులో మెధు వడ వంటివి అందిస్తున్నారు. అయితే, దాదాపు అన్ని కేఫ్‌లలో సమోసా కామన్‌గా లభిస్తోంది.ఇప్పటికే కోల్‌కతా, చెన్నై, పుణె, విజయవాడ, ఇటానగర్, భువనేశ్వర్, సూరత్, అహ్మదాబాద్, ముంబై, మంగళూరు, తిరువనంతపురం, కోయంబత్తూరు విమానాశ్రయాల్లో ఈ కేఫ్‌లు విజయవంతంగా నడుస్తున్నాయి. తాజాగా మరో 11 చోట్ల వీటిని ప్రారంభించడంతో ప్రయాణికులపై భారం తగ్గనుంది.



## ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తాం

**మొదటిపేజీ తరువాయి -** విజయభాస్కర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిందని కాకపోతే అది అంతగా ప్రజల్లోకి వెళ్లలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ తరువాత ఎన్టీరామారావు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లారని, అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లిందని, రేషన్ బియ్యం పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని వివరించారు. నలభై ఏళ్లుగా ఇదే పథకం కొనసాగుతోందని, ఆనాటి నుంచి దొడ్డు బియ్యమే ఇస్తూ వచ్చారని గుర్తు చేశారు. దొడ్డు బియ్యం తినేవారు లేక ఆ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే మాఫియా పెరిగిపోయిందని ఆరోపించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే అని పేర్కొన్నారు.

**86 శాతం ప్రజలు లబ్ధిపొందుతున్నారు :** దొడ్డు బియ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఖర్చు తప్ప, పేదలకు ఉపయోగపడటం లేదని గ్రహించామని, అందుకే పేదలకు తినగలిగే సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి సన్నబియ్యం పథకం ప్రారంభించామని సీఎం తెలిపారు. ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి సన్నవడ్లు పండించాలని ప్రోత్సహించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని వివరించారు. భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చునని పేర్కొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించాలి :** అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు అందించామని, రైతులకు లాభం చేకూర్చడమే కాదని, పేదల ఆకలి తీరుస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గిందని పౌరసరఫరాల మంత్రి, శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైందని కొనియాడారు. నేటితో సన్నబియ్యం పంపిణీకి ఏడాది పూర్తయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు అసెంబ్లీలో సన్నబియ్యం భోజనం పెట్టామని అన్నారు. తమ నెక్ట్స్ టార్గెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక




ఆహారం అందించడమేనని స్పష్టం చేశారు.

**పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలి :** అందుకే వరి ఒక్కటే కాదని, ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని, పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేసిన మండలి చైర్మన్



**మొదటిపేజీ తరువాయి -** చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా ప్రతిపక్షం చేపట్టిన నిరసన చివరకు సభ్యుల బహిష్కరణకు దారితీసింది.సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యులు మంత్రి పొంగులేటి వ్యవహారంపై చర్చకు పట్టుబట్టారు. చైర్మన్ అనుమతించకపోవడంతో సభ్యులందరూ ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకువెళ్లారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై మండలి చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు సీట్లలోకి వెళ్లాలని పదే పదే విజ్ఞప్తి చేసినా వినకపోవడంతో సభలో గందరగోళం నెలకొంది.పోడియం వద్ద ఆందోళన చేస్తున్న సభ్యులను అడ్డుకునేందుకు మార్షల్స్ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో మార్షల్స్ - బీఆర్ఎస్ ఎమ్మెల్సీల మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట చోటుచేసుకుంది. సభ్యుల ప్రవర్తన సభా నియమావళికి విరుద్ధమని భావించిన చైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అందరినీ ఒకరోజు పాటు సభ నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.సస్పెన్షన్ వేటుకు గురైన వారిలో మధుసూదనాచారి, రవీందర్‌రావు, దేశపతి శ్రీనివాస్, ఎల్. రమణ, యాదవరెడ్డి, సుంకరి రాజు, నవీన్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్, వాణీదేవి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.కోటిరెడ్డి ఉన్నారు. సస్పెన్షన్ అనంతరం బయటకు వచ్చిన సభ్యులు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని మండిపడ్డారు. మంత్రిపై వస్తున్న తీవ్రమైన ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ సస్పెన్షన్ డ్రామా ఆడారని ఆరోపించారు. తాము సస్పెన్షన్లకు భయపడబోమని, ప్రజా క్షేత్రంలో మంత్రి అక్రమాలను ఎండగడతామని స్పష్టం చేశారు.

## 'హేట్ స్పీచ్' బిల్లు ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే




**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకు ప్రభుత్వం ప్రయోగిస్తున్న ఒక 'క్రూరమైన ఆయుధం' అని ఆయన అభివర్ణించారు. వాళ్లను విమర్శించే వారి నోళ్లు మూయించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ బిల్లు గనుక చట్టరూపం దాల్చితే, రాజ్యాంగం పౌరులకు కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకే పెను ముప్పు వాటిల్లుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినా, దానికోసం తీసుకొస్తున్న ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని కేటీఆర్ విమర్శించారు. "ఈ బిల్లు రూపకల్పనను పరిశీలిస్తే, అమలు యంత్రాంగం వాస్తవ ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఉంది. ఇది కచ్చితంగా అధికార దుర్వినియోగానికి దారితీస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. బిల్లులో పొందుపరిచిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం', 'సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ నిర్వచనం, పరిమితులు లేవని ఆయన ఎత్తిచూపారు. ఈ పదజాలం ఉద్దేశపూర్వకంగానే అస్పష్టంగా ఉంచారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలా చేశారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను విమర్శిస్తే, వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికే దేశంలో విద్వేష ప్రసంగాలను అరికట్టేందుకు ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) వంటి చట్టాలు బలంగా ఉన్నాయని గుర్తుచేశారు. "ఇప్పటికే తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ కొత్త చట్టం తీసుకురావడంలో ప్రభుత్వ ఆంతర్యం ఏమిటి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, అణచివేత ధోరణిని విడనాడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



## నేడు మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**పెద్దపల్లి, మంథని, మార్చి 30 (వార్త సంధ్య) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని యొక్క సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టినట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తెలిపారు. సంఘ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ జమఖర్చులు, సోలార్ పవర్ ప్లాంట్,ఇతర అంశాలపై చర్చించి తీర్మాణించనున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి సంఘ సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఏప్రిల్ 6 వ తేదీ లోపు అప్లై చేసుకోండి

### - జర్నలిస్టులకు అక్రెడిటేషన్ గడువు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య ) మార్చి 30 :** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు వివరాలు వెల్లడించారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు విద్యార్హతల సర్టిఫికెట్లు ఇండిపెండెంట్ జర్నలిస్టులు కటింగ్లతో పాటు సంబంధిత ఎడిటర్ పత్రికకు వార్తలు రాసినట్లు ధ్రువీకరించే లేఖ సంబంధిత అర్హత పత్రాలను జత చేయడంతో పాటు తాము వేరే ఇతర వృత్తులలో అనగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్ ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తి, సర్పంచ్ తదితర ఇతరత్రా ఏ పదవుల్లో కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ జతచేసి హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాలలో అందజేయాలని, అప్లికేషన్‌ను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై సంబంధిత అధికారులకు కఠిన చర్యలకై ఆదేశాలు ఇవ్వనున్నట్లు స్పెషల్ కమిషనర్ వెల్లడించారుఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపై చర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేసే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకానికి ఏడాది



**వర్త సంధ్య కూకట్‌పల్లి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతేడాది ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన 'పేదలకు సన్నబియ్యం పంపిణీ' పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఎన్.టి.ఆర్ నగర్ కాలనీకి చెందిన వి.శ్రీనివాస్ అనే దివ్యాంగుని కుటుంబం మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ను తమ నివాసానికి ఆహ్వానించారు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యంతో స్వయంగా భోజనం వండి, వెంకటేష్ గౌడ్‌కు వడ్డించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ధ్యేయం

### బోరబండ రైల్వే స్టేషన్ సమస్యలపై రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేత



**వర్త సంధ్య కూకట్‌పల్లి:** సామాన్య ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. బోరబండ డివిజన్ శివయ్య బస్తీలో ఇటీవల ఆయన పర్యటించిన సందర్భంగా, స్థానిక రైల్వే స్టేషన్ పరిసరాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, చెత్త పేరుకుపోవడంపై ప్రజలు ఆయనకు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన బండి రమేష్, సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే అధికారులకు, రైల్వే స్టేషన్ పరిధిలోని ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి, సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి. స్టేషన్ పరిసరాల్లోని చెత్త డంపింగ్‌ను వెంటనే తొలగించి, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.ప్రయాణికుల రక్షణ కోసం తగినన్ని వీధిదీపాలను ఏర్పాటు చేయాలి . బండి రమేష్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలగే గతంలో బోరబండ రైల్వే స్టేషన్ వరకు ఆర్టీసీ బస్సులు నడిచేవని, ప్రస్తుతం అవి నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన ఆర్టీసీ అధికారులతో కూడా మాట్లాడి, బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## జేఎన్‌టీయూ బీఫార్మసీ విద్యార్థులకు ఊరట క్రెడిట్స్ నిబంధన సడలింపుతో ప్రమోషన్



**వర్త సంధ్య కూకట్‌పల్లి :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని బీఫార్మసీ విద్యార్థుల పోరాటం ఫలించింది. స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు యూనివర్సిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి, నాలుగో సంవత్సరం విద్యార్థులను సెకండ్ సెమిస్టర్‌కు ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.డిసెంబర్ 2023 ప్రొసీడింగ్స్‌ను వర్తింపజేస్తూ, క్రెడిట్స్‌తో సంబంధం లేకుండా విద్యార్థులను ప్రమోట్ చేయాలని కోరుతూ మార్చి 5న విద్యార్థులు యూనివర్సిటీలో ధర్నా నిర్వహించారు.సమస్యను పరిశీలించిన వైస్ ఛాన్సర్ కిషన్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కమిటీ, 'హ్యూమానిటీస్ గ్రౌండ్' కింద విద్యార్థులకు వెసులుబాటు కల్పిస్తూ సర్క్యులర్‌ను విడుదల చేసింది.ఈ నిర్ణయం వల్ల వందలాది మంది విద్యార్థులు డిటైన్ కాకుండా ఏడాది విద్యాసంవత్సరం ఆదా అవుతుందని విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ తెలిపారు. ఈ ఉత్తర్వుల కాపీలను ప్రదర్శించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇది విద్యార్థుల ఐక్యతకు మరియు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం కృషికి దక్కిన విజయమని పేర్కొన్నారు. సకాలంలో స్పందించి నిర్ణయం తీసుకున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ మరియు మీడియాకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాగర్ నాయక్, జయరాం, శీను, ఆనంద్, రుత్విక్, త్రివిక్రమ్, తను తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 1న కూకట్‌పల్లిలో శ్రీ మహాలక్ష్మి యాగం

### వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు.. పోస్టర్ విడుదల



**వర్త సంధ్య కూకట్‌పల్లి:** శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునక్షత్రం (పుట్టినరోజు) పురస్కరించుకుని, లోక కల్యాణం మరియు విశ్వ శ్రేయస్సు కోసం కూకట్‌పల్లిలోని శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో భారీ ఎత్తున శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1వ తేదీ (బుధవారం) సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వడ్డేపల్లి రాజేశ్వరరావు మరియు నిర్వహణ కమిటీ సభ్యులు సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ధర్మ ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పవిత్ర యాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వహణ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహా ధర్నా -- ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

### ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో 5000 వేల మంది పాల్గొన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులు

### ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో దద్దరిల్లిన ధర్నా చౌక్ ఇందిరా పార్క్

### ప్రభుత్వం స్పందించకపోతే చలో ఢిల్లీ కార్యక్రమం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 30:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, వైద్య మరియు విద్య విభాగాలు, పరిపాలన విభాగాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సుమారు 5 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కీలక సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా నడవడానికి వీరి సేవలు వెన్నెముకలాంటివి.అయితే, ఇంతటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, ఈ ఉద్యోగులు ఇప్పటికీ గుర్తింపు లేకుండా, భద్రత లేకుండా, తగిన వేతనాలు లేకుండా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ స్థాయిలో మహా ధర్నా నిర్వహించబడింది.

### ఏజెన్సీ వ్యవస్థపై ఆగ్రహం

ప్రస్తుతం అమలులో ఉన్న ఏజెన్సీ వ్యవస్థను ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ వ్యవస్థ కారణంగా వేతనాల్లో ఆలస్యం, కోతలు, అవినీతి, దోపిడీ జరుగుతున్నాయని ఆరోపించారు. వెంటనే ఈ వ్యవస్థను రద్దు చేసి, ఉద్యోగులకు వేతనాలను నేరుగా ప్రభుత్వ ఖజానా ద్వారా చెల్లించే విధానాన్ని అమలు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

### క్రమబద్ధీకరణలో ఆలస్యం -- ప్రభుత్వంపై విమర్శలు

సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. వెంటనే స్పష్టమైన విధానాన్ని ప్రకటించి, ఏ ఉద్యోగిని తొలగించబోమని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఉద్యోగ భద్రతపై గట్టి డిమాండ్

ఎన్నో సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముకలాగా పని చేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే, అలాంటి ఉద్యోగులను ఎప్పుడైనా అర్ధాంతరంగా తొలగించే పరిస్థితి నెలకొనడం అత్యంత అన్యాయం అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అకస్మాత్తుగా ఉద్యోగాలు కోల్పోతే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తెలిపారు. కావున ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శాశ్వత రక్షణ కల్పించే విధంగా ప్రత్యేకంగా ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

### సమాన వేతనం అమలు చేయకపోవడం అన్యాయం

"సమాన పనికి సమాన వేతనం" అనే సుప్రీంకోర్టు సూత్రాన్ని అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయం అని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో నిర్ణయించిన వేతనాలే కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు ఒక్క రూపాయి పెంపు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతి సంవత్సరం కనీసం రూ.1,000/- వేతన పెంపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### చట్టబద్ధ హక్కులపై నిర్లక్ష్యం

ఈపీఎఫ్ , ఈఎస్ఐమెడికల్ సదుపాయాలు, చెల్లింపు సెలవులు వంటి ప్రాథమిక హక్కులు కూడా అమలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఇది కార్మిక చట్టాల ఉల్లంఘన అని స్పష్టం చేశారు.

### కుటుంబ భద్రతపై ఆవేదన

సేవలలో ఉన్న సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడుతున్నాయని, కనీసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించకపోవడం బాధాకరమని అన్నారు.

### మహిళా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం

మహిళా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చట్టబద్ధంగా లభించాల్సిన ప్రసూతి సెలవులు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకంగా మారుస్తోందని విమర్శించారు.

### పారదర్శకత లోపం

వేతన చెల్లింపుల వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బాధ్యతాయుతమైన విధానం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వానికి డెడ్‌లైన్ - చలో ఢిల్లీ పిలుపు

ఏప్రిల్ 21 లోపు ఏజెన్సీ విధానంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, ఏప్రిల్ 21 తరువాత "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని చేపడతామని జేఏసీ నాయకులు గట్టిగా హెచ్చరించారు. ఈ క్రమంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించి, జాతీయ స్థాయిలో సమస్యను ప్రస్తావించేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కలుసుకుని వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

### ముగింపు

ఈ మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా భారీగా స్పందన లభించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

## సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తత

### పోలీసులు, నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం..తోపులాట

### సిపిఐ నేతలు నారాయణ, సాబీర్ పాషా, యూనియన్ నాయకులు వాసిరెడ్డి, రాజ్ కుమార్ అరెస్టు

### నేతల నిర్బంధం..1 టౌన్ పోలీస్టేషన్కు తరలింపు

### సింగరేణి సిరిని దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు

### రూ.50వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి

### కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం

### ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరైంది కాదు

### కాంట్రాక్టు కార్మికులకుహైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయండి

### డిపెండెంట్ల ఉద్యోగాల విషయంలో కాలయాపన చేస్తే ప్రతిఘటన తప్పదు

### డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె సైరన్ మోగిస్తాం

### సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ





**కొత్తగూడెం సింగరేణి, మార్చి 30 (వార్త సంధ్య) :** సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిస్కారం కోరుతూ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, హెడ్డాఫీసు చేరుకొని ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి ధర్నా చేశారు. పొర్లు దండాలతో విన్నూత రీతీలో నిరసన వ్యక్తం చేశారు. మూడు గంటలపాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు అడ్డుకోవడంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకోవడంతో హెడ్డాఫీసు ఏరియా ఉద్రిక్తంగా మారింది. సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతోపాటు యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితరులను పోలీసులు నిర్బంధించి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు ముందు కార్మికులనుద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలనీ, ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యం సంస్థ మనుగడకే ముప్పు అని, ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సిరిని దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల కష్టంతో మనగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ కార్మికులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని, ఇందులో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణం అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే రాబోయే రోజుల్లో మరిన్ని గట్టి పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే సింగరేణి కార్యాలయాలను స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటుతామని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా పరీక్షలు జరపాలని, 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సింగరేణి ఏరియాలో కాంగ్రెస్కు ఓట్లు పడ్డాయి అంటే అది కేవలం సింగరేణి కార్మికుల వల్లే అనీ, కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కార్మికుల నెత్తిన చెయ్యి పెడుతుందని మండిపడ్డారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ప్రకటించటం దుర్మార్గమని, కార్మిక సంక్షేమం కోసం ఆలోచన చేయాల్సిన పాలకులు లేనిపోని మాటలతో కార్మికులను మనస్థాపానికి గురి చేయటం మంచిది కాదని హితవు పలికారు. కొత్త గనులు ఏర్పాటు చేసే క్రమంలో ప్రైవేటు పెత్తనానికి స్వస్తి చెప్పి సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తిని చేయాలని, పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, వీరభద్రం, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, ఎస్ వి రమణమూర్తి, వి మల్లికార్జున్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ గుడి రహదారి సమస్యపై ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం




**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 30(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలోని గన్నెగుట్టపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయ రహదారి సమస్యపై స్థానిక నాయకులు జగిత్యాలలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గతంలో మంజూరైన రూ.15 లక్షలతో సిమెంట్ రహదారి పనులు ప్రారంభమైనప్పటికీ, కొంతమంది భూ పట్టాదారులు అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. అధికారులు నక్షా ప్రకారం హద్దులు చూపించి రహదారి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనుమల్ల రమ, బూస గంగ మల్లయ్య, భూపల్లి పరమేశ్వర్, తొగిటి నవీన్ కుమార్, నాయకులు అనుమల్ల సత్యనారాయణ, మ్యాదరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేచపల్లి గ్రామంలో శ్రీ గండి వేంకటేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



**సారంగాపూర్ మండల వార్త సంధ్య మార్చి 30:** జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండలం, రేచపల్లి గ్రామంలోని శ్రీ గండి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రథమ వార్షిక మహోత్సవం సందర్భంగా ఏప్రిల్ 5, 2026 ఆదివారం రోజున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు గ్రామములో స్వామివారి ఎదురుకోలు నిర్వహించబడగా, ఉదయం 8 గంటల నుండి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనము, రక్షాబంధనము, నవకలశ స్థాపన, మూలవిరాట్ పంచామృతాభిషేకము, కుంభప్రోక్షణ, వివిధ హోమాలు ఘనంగా నిర్వహించబడతాయి. తదుపరి శ్రీ అలిమేలు మంగ, భూదేవి సమేత శ్రీ గండి వేంకటేశ్వరస్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహించబడుతుంది. అనంతరం తీర్థప్రసాద వితరణ, పండితుల సన్మానం జరుగనున్నాయి. మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద వితరణ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రేచపల్లి గ్రామ సర్పంచ్‌తోపాటు గ్రామ పాలకవర్గ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ గ్రామ ప్రజలు కోరారు.

## ప్రజావాణిలో అధికారుల నిర్లక్ష్యం...!



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 30(వార్త సంధ్య):** ప్రజల సమస్యలు వినాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అసంతృప్తికి దారితీసిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక వైద్య అధికారి మొబైల్ ఫోన్‌లో నిమగ్నమై ఉండడం చర్చనీయాంశమైంది. గంటల తరబడి క్యూలో నిలబడి తమ సమస్యలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు ఎదురు చూస్తుండగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారి కాలక్షేపం చేయడం విమర్శలకు దారి తీసింది. కార్యక్రమం జరుగుతున్న సమయంలో కొందరు అధికారులు ఫోన్లలో మునిగిపోయి ఉండటం, మరికొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనించామని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజావాణి లక్ష్యాన్ని ఇది దెబ్బతీస్తోందని అభిప్రాయపడుతున్నారు.

### బాధ్యత లేదా...?

ప్రజలతో మమేకమవుతూ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే ఇలా వ్యవహరించడం ప్రభుత్వ సేవలపై నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ప్రజలు వాపోతున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆశతో వచ్చిన వారికి నిరాశ మిగిలిందని తెలిపారు. ఇటువంటి ఘటనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమం లక్ష్యాన్ని నిలబెట్టేందుకు అధికారుల్లో బాధ్యతాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

## అసెంబ్లీ సెంట్రల్ హాల్ లో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు "సన్న బియ్యం లంచ్"




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 30 :** ఇటీవల సభ్యులందరికి సన్నబియ్యంతో లంచ్ ఏర్పాటు చేయాలని సభలో ప్రస్తావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . పిడిఎస్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఇవాళ సభ్యులకు లంచ్ ఏర్పాటు చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

### పెంబట్ల 'దుబ్బ రాజన్న' చెంత వార సంత సందడి..

# సోమవారం అంటే ఫుల్ జోష్!




**సారంగాపూర్ మండలం (వార్త సంధ్య) మార్చి 30 :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, సారంగాపూర్ మండలం పెంబట్ల – కోనాపూర్ గ్రామాల మధ్య వెలసిన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి (దుబ్బ రాజన్న) ఆలయ ప్రాంగణం నేడు (సోమవారం) భక్తులు, వ్యాపారులతో కిక్కిరిసిపోయింది. ప్రతి సోమవారం ఇక్కడ నిర్వహించే వార సంత 'జోరు జోరుగా' సాగుతూ అంగడిని తలపిస్తోంది.

**భక్తుల రద్దీ.. వ్యాపారాల జోరు:**

సోమవారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో వేకువజాము నుంచే భక్తులు రాజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన వార సంతలో కొనుగోలు చేస్తూ సందడి చేస్తున్నారు.

**సంతలోని ప్రధాన విశేషాలు:**

తాజా ఉత్పత్తులు: చుట్టుపక్కల గ్రామాల రైతులు తాము పండించిన తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను నేరుగా ఈ సంతకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు.

గృహోపకరణాలు: ఇక్కడ కేవలం కూరగాయలే కాకుండా మట్టి పాత్రలు, వ్యవసాయ పనిముట్లు, నిత్యావసర వస్తువులు పిల్లల ఆటవస్తువుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

**స్థానిక ఆర్థిక వ్యవస్థ:**

ఈ వార సంత ద్వారా స్థానిక చిన్న వ్యాపారులకు, రైతులకు మంచి ఉపాధి లభిస్తోంది. జగిత్యాల, నిర్మల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా జనం భారీగా తరలివస్తున్నారు.

**పండుగ వాతావరణం:**

దుబ్బ రాజన్న దర్శనం, ఆపై వార సంత కొనుగోళ్లతో పెంబట్ల పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలతో రహదారులన్నీ రద్దీగా మారాయి. పెంబట్ల దుబ్బ రాజన్న సంత ఇప్పుడు స్థానికులకు ఒక ఆచారంగా, వ్యాపార కేంద్రంగా మారిందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు పకడ్బందీ ఏర్పాటు

**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 30 (వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 01 నుండి 03 వ,తేది వరకు జరగనున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.సోమవారం రోజున కొండగట్టు ఆలయ పరిసరాల్లో నిర్వహించనున్న జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా, పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, ఆలయ ఏవో అంజనా రెడ్డి, ఎమ్మార్వోలు , ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్ పాయింట్స్...




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చ్ 30 :** ఎక్కడైనా ఉత్పత్తిదారుడే వస్తువు ధరను నిర్ణయిస్తారు... కానీ ఒక రైతు పండించిన పంటకు మాత్రం ఆ అవకాశం లేదు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు రైతుల హక్కులను కాపాడేందుకు దేశంలో కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తెచ్చింది నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువ ప్రజల ఆకలిని సొమ్ము చేసుకునే వాళ్ళను నియంత్రించడానికి ఆనాడు కాంగ్రెస్ పకడ్బందీ చట్టం తీసుకొచ్చింది రూపాయి కిలో బియ్యం పథకం విజయభాస్కర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది కాకపోతే అది అంతగా ప్రజల్లోకి వెళ్లలేదు ఆ తరువాత ఎన్టీరామారావు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లారు అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లింది రేషన్ బియ్యం పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది నలభై ఏళ్లుగా ఇదే పథకం కొనసాగుతోంది.. ఆనాటి నుంచి దొడ్డు బియ్యమే ఇస్తూ వచ్చారు. దొడ్డు బియ్యం తినేవారు లేక ఆ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే మాఫియా పెరిగిపోయింది దొడ్డు బియ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఖర్చు తప్ప... పేదలకు ఉపయోగపడటం లేదని గ్రహించాం అందుకే పేదలకు తినగలిగే సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి సన్నబియ్యం పథకం ప్రారంభించాం ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి సన్నవడ్లు పండించాలని ప్రోత్సహించాం 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చు అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు అందించాం... రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. పౌరసరఫరాల మంత్రి, శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైంది. నేటితో సన్నబియ్యం పంపిణీకి ఏడాది పూర్తయింది ఈ సందర్భంగా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు అసెంబ్లీలో మా నెక్స్ట్ టార్గెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడం అందుకే వరి ఒక్కటే కాదు... ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నాం.. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలి

## దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిది

### : రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య ) మార్చి 30: దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిదని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. సోమవారం లోక్ భవన్ లో ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ లో భాగంగా రాజస్థాన్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో హైదరాబాద్ లో ఉంటున్న రాజస్థాన్ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణితో పాటుగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ... దేశంలో సంస్కృతి, సాంప్రదాయాల పరంగా రాజస్థాన్ కు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. భగవాన్ శ్రీ రాముడు, జన్మభూమి స్వర్గం కంటే మిన్న అని చెప్పారని.. వారి స్ఫూర్తితోనే రాజస్థాన్ ప్రజలు దేశ అభివృద్ధి, సాంస్కృతిక వికాసంకు గొప్ప సేవ చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు. గవర్నర్ సందేశం అనంతరం ఏర్పాటు చేసిన



రాజస్థాన్ సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి. కార్యక్రమంలో గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి, ఇతర లోక్ భవన్ ఉన్నతాధికారులు, రాజస్థాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 30(వార్త సంధ్య):** రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్... అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కొరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్ మరియు ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, అందుకే నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్‌ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్‌తో లారీలు, ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా లారీలు, వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కొరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కొరుట్ల సీఐ సురేష్ బాబు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, కొరుట్ల ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, మెట్‌పల్లి ఎస్సై కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్, అలాగే లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో డ్రగ్స్ కలకలం నలుగురు యువకులు అరెస్ట్ భారీగా మాదకద్రవ్యాల స్వాధీనం



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** నగరంలో మరోసారి మాదకద్రవ్యాల ముఠా గుట్టురట్టయింది. జెఎన్‌టియు మెట్రో స్టేషన్ సమీపంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్న నలుగురు యువకులను కేపీహెచ్‌బీ పోలీసులు సోమవారం తెల్లవారుజామున రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మార్చి 29 రాత్రి కొందరు వ్యక్తులు డ్రగ్స్ విక్రయించేందుకు వస్తున్నట్లు ఎస్ఐకి ముందస్తు సమాచారం అందింది. దీంతో పోలీసులు, క్లూస్ టీం మరియు పంచ సాక్షులతో కలిసి రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద నిఘా పెట్టారు. సోమవారం తెల్లవారుజామున (మార్చి 30) సుమారు 00:30 గంటల సమయంలో స్కూటీపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు, అక్కడ వేచి ఉన్న మరో ఇద్దరికి అనుమానాస్పదంగా ప్యాకెట్లు అందిస్తుండగా పోలీసులు వారిని చుట్టుముట్టారు.అరెస్టయిన వారిలో విశాఖపట్నానికి చెందిన ఐటీ ఉద్యోగి బెండి సాయి భాను ప్రకాష్ (27), విజయనగరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి సరిపల్లి అనూప్ కుమార్ అలియాస్ పండు (27), ఢిల్లీకి చెందిన డీజే ప్లేయర్ శోభిత్ అలెన్మణి (25), మరియు జోధ్‌పూర్ (రాజస్థాన్)కు చెందిన ఆర్కిటెక్ట్ రిపుంజయ్ జోధా (29) ఉన్నారు.నిందితుల వద్ద ఉన్న స్కూటీ డిక్కీని తనిఖీ చేయగా భారీగా మాదకద్రవ్యాలు లభ్యమయ్యాయి. వీటిని క్లూస్ టీం సమక్షంలో తూకం వేయగా: 150 గ్రాముల గంజాయి (మీా–1),04 గ్రాముల ఎండీఎంఏ (వీణహీూ) క్రిస్టల్స్ (మీా–2),09 ఎల్ఎస్‌డీ (ఞాణ) బ్లాట్ పేపర్లు (మీా–3),వీటితో పాటు 5 మొబైల్ ఫోన్లు, డ్రగ్స్ తరలిస్తున్న స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బెంగుళూరు టూ హైదరాబాద్.. ఈజీ మనీ కోసం:విచారణలో నిందితుడు భాను ప్రకాష్ విస్తుపోయే నిజాలు వెల్లడించాడు. బెంగుళూరులో తన స్నేహితుడైన అభిషేక్ ద్వారా తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి, కొరియర్ ద్వారా హైదరాబాద్ తెప్పించేవారని తెలిపాడు. ఇక్కడ గంజాయి 5 గ్రాములు 500 కి, ఎండీఎంఏ గ్రాము ?4,500 కి, మరియు ఒక్కో ఎల్ఎస్‌డీ పేపర్‌ను ?2,500 కి విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి, ఈ ముఠా వెనుక ఉన్న ప్రధాన నిందితుడు అభిషేక్ మరియు ఇతర వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి ఆర్డీవో మహేశ్వర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 30(వార్త సంధ్య):** అంగన్వాడీ స్కూల్‌ల సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మహేశ్వర్ సూచించారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కరీంనగర్‌లోని కోతిరాంపూర్ అంగన్వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడిపిఓ సబితా, 39 డివిజన్ కార్పొరేటర్ లుమాసం గణేష్, కార్పొరేటర్ పాడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ, అంగన్వాడీ స్కూల్‌లు ప్రైవేట్ స్కూల్‌లతో పోలిస్తే కౌశల్యంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఆటలు, పాటల ద్వారా పిల్లలకు విద్య అందించడం ప్రత్యేకత అని చెప్పారు. చిన్నారుల సామాజిక, మేధో, భాషా, సృజనాత్మక అభివృద్ధికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ సెంటర్లలో లభించే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సీడిపిఓ సబితా ప్రీ స్కూల్ ప్రాధాన్యతపై వివరించారు. పి అండ్ జీ మాస్టర్ ట్రైనర్ రాజేంద్ర పిల్లలకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. రెండు వందల మంది పిల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు. రిపోర్ట్ కార్డులు సీడిపిఓ సబితా, సూపర్వైజర్ అరుణ, నిర్మల, రేణుక అందజేశారు. బి సి సతీష్, టీచర్లు స్వరూప, శ్యామల, సరిత, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక విద్యార్థుల ఘన విజయం



**దుబ్బాక ప్రతినిధి మార్చి 30 (వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. మెదక్‌లోని జీకేఆర్ గార్డెన్‌లో రేంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




ఈ పోటీల్లో దుబ్బాక మండలానికి చెందిన 27 మంది విద్యార్థులు పాల్గొని మొత్తం 19 బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. దుబ్బాక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రత్యేకంగా మెరిసి 17 గోల్డ్, 3 సిల్వర్, 3 బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. పాఠశాల ఎస్ఓ స్వాతి ప్రోత్సాహంతో విద్యార్థినులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. అలాగే జెడ్‌పిహెచ్ఎస్ రాజక్కపేట్ విద్యార్థులు 2 గోల్డ్, 1 సిల్వర్, 1 బ్రౌంజ్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌కు "బెస్ట్ కరాటే మాస్టర్ అవార్డు" ప్రదానం చేయగా, మారోజు నేహా, చింతకింది రణదీప్‌లను కూడా శాలువాలతో సత్కరించి ఛాంపియన్‌షిప్ కప్ అందజేశారు. విజయం సాధించిన విద్యార్థులను డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డీసీడీఓ నర్మద, ఎస్ఓ స్వాతి, పీటీ నిషా, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, అకాడమీ ప్రతినిధులు నగేష్, అశోక్, నవీన్ కుమార్, సురేందర్ తదితరులు అభినందించారు. దుబ్బాక విద్యార్థుల ఈ విజయంతో జిల్లా ఖ్యాతి మరింత పెరిగింది.



## దుబ్బాకలో నూతన గృహప్రవేశానికి బిఆర్ఎస్ నాయకురాలు హాజరు



**దుబ్బాక ప్రతినిధి మార్చి 30(వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలో గడ్డం యాదగిరి నూతన గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గడ్డం యాదగిరి ని మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించి, కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.



## బోనాల గ్రామంలో పెద్దమ్మ రాజరాజేశ్వరి దేవి వార్షికోత్సవం ఘనంగా



**దుబ్బాక ప్రతినిధి మార్చి 30( వార్త సంధ్య ) :** దుబ్బాక నియోజకవర్గం లో చేగుంట మండలం బోనాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ రాజరాజేశ్వరి దేవి 5వ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ఉత్సవాలను విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.



# మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

### పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు

### కేంద్ర మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యుడిగా ఉన్న చెల్లూరి నారాయణరావు

### విజయవాడ పోలీసులకు ఎదుట లొంగిపోయిన అగ్రనేత

### వివరాలను అధికారికంగా వెల్లడించనున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న విజయవాడ పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరితో సహా ఏవోబీ స్పెషల్ జోనల్, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందినటువంటి మరికొందరు మావోయిస్టులు సైతం పోలీసులకు లొంగిపోయినట్లు సమా చారం. ఈ వివరాలను నేడు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అధికారి కంగా వెల్లడించనున్నారు .మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా సోమన్న: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రాంతానికి చెందినటువంటి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు గత 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989వ సంవత్సరంలో పీపుల్స్ వార్‌లో చేరిన క్రమంగా నారాయణరావు అంచెలంచెలుగా ఎదిగారు. దాంతో అచిరకాలంలోనే మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా గుర్తింపు పొందారు.ముఖ్యంగా ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో చెల్లూరి నారాయణరావు కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గత సంవత్సరం జూన్‌లో అల్లూరి జిల్లాలో జరిగినటువంటి ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ ప్రాణాలను కోల్పోయారు. దాంతో ఉదయ్ స్థానంలో చెల్లూరి నారాయణరావు బాధ్యతలను తీసుకున్నారు. ఎన్నో మావోయిస్టు ఆపరేషన్లను నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్, ఒడిశాల్లో అనేక కేసులు: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న నారాయణరావుపై ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఎన్నో కేసులు నమోదయ్యాయి. దాంతో ఈ రెండు రాష్ట్రాల్లోనూ చెల్లూరి నారాయణరావుపై భారీ నగదుతో రివార్డులున్నాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో దాదాపు మావోయిస్టు పార్టీ అగ్రనేతలంతా కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే చేపట్టిన ఎన్‌కౌంటర్లలో ప్రాణాలను కోల్పోయారు. ఇందులో మరికొంతమంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరి నారాయణరావు లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో ఏపీకి చెందిన వారు ఒకరిద్దరు మినహాయిస్తే దాదాపు ఇంకెవరూ లేరని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. దీంతో ఏవోబీలోనూ మావోయిస్టు పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినట్టేనని అధికారులు పేర్కొన్నారు.

# యువతిని హత్య చేసిన నేవీ ఉద్యోగి

**ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టిన యువకుడు**

**విశాఖలో నేవీ ఉద్యోగి దారుణం**

**యువతిని హత్య చేసిన రవీంద్ర**

**మృతురాలు మౌనికను ఇంటికి పిలిచి ఘాతుకం**

**ఫ్రిజ్‌లో రెండు మూటల్లో ఉన్న శరీర భాగాలను గుర్తించిన పోలీసులు**

డబ్బులు కోసం యువతి వేధించిందని హత్య చేసి ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టాడో నేవీ ఉద్యోగి. ఒక ఇంట్లో రెండు ముక్కలుగా నరికి సగ భాగంను ఫ్రిడ్జ్‌లో పెట్టి, మరో సగ భాగంను గోనె సంచిలో కట్టాడు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. ఈ ఘటన విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది.అసలేం జరిగిందంటే? నేవీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న చింతాడ రవీంద్ర(35) విశాఖలో ఎల్.వి. నగర్‌లో స్థానికంగా ఓ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే ఇతడి భార్య నెల క్రితం ప్రసవం కోసం విజయనగరంలోని పుట్టింటికి వెళ్లారు. ఈ క్రమంలో గతంలో తనకు పరిచయం ఉన్న విశాఖకు చెందిన మౌనిక(29)ను రవీంద్ర తన ఇంటికి ఆహ్వానించాడు. దాంతో అతడు ఆదివారం మధ్యాహ్నం ఆమె అతని ఫ్లాట్‌కు వెళ్లింది. ఆపై ఇరువురూ ఇంట్లో కాసేపు చర్చించుకున్నారు. ఆ తర్వాత మౌనిక, రవీంద్ర మధ్య ఘర్షణ నెలకొంది. దాంతో చివరకు రవీంద్ర అత్యంత పాశవికంగా మౌనికను హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని రెండు ముక్కలగా నరికి సగ భాగంను ఫ్రిడ్జ్ లో పెట్టి, మరో సగ భాగంను గోనె సంచిలో భద్రపరిచాడు. ఆపై శరీర భాగాలను ఫ్రిజ్‌లో పెట్టాడు. అనంతరం పోలీసు స్టేషన్‌కు వచ్చి జరిగిందంతా చెప్పి అధికారులకు లొంగిపోయాడు. ఆ తర్వాత పోలీసులు అతడిని సంఘటనా స్థలానికి తీసుకునివెళ్లి ఫ్రిజ్‌లో రెండు మూటల్లో ఉన్న శరీర భాగాలను గుర్తించారు.పోలీసుల అదుపులో నిందితుడు: మౌనిక డబ్బుల కోసం తరచూ వేధించేదని, ఆ హింసను భరించలేకే ఈ హత్యను చేసినట్లు నిందితుడు రవీంద్ర పోలీసులకు వెల్లడించాడు. నిందితుని స్వస్థలం విజయనగరం జిల్లా రాజాంకు చెందినవాడిగా అధికారులు గుర్తించారు. అనంతరం గాజువాక పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కొనసాగుతున్న దర్యాప్తు: మౌనిక హత్య కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. డేటింగ్ యాప్‌లో రవీంద్రకు మౌనిక పరిచయమైనట్లు తెలిసింది. మౌనికకు ఇప్పటివరకు రూ.3.50 లక్షలు ఇచ్చినట్లు పోలీసులకు రవీంద్ర చెప్పారు. ఉద్యోగ ఐడీ కార్డు కూడా తీసుకుని సొమ్ము డిమాండ్ చేసిందని రవీంద్ర ఫిర్యాదు చేశారు. లాక్‌డౌన్ సమయం నుంచే మౌనికతో రవీంద్రకు పరిచయం ఉన్నట్లు తెలిసింది. నిన్న మధ్యాహ్నం ఒంటిగంటకు ఎల్‌వీ నగర్‌లోని కీర్తి అపార్టుమెంట్‌కు మౌనిక వచ్చింది. అపార్టుమెంట్‌కు వచ్చిన కాసేపటికే రవీంద్ర, మౌనిక మధ్య ఘర్షణ జరిగినట్లు సమాచారం. ఘర్షణ తర్వాతే హత్య జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. యువతి డబ్బుల కోసం వేధించిందని.. హింస భరించలేకే హత్య చేశానన్న నిందితుడు చెప్పినట్లు సమాచారం. మౌనిక హత్య కోసం రవీంద్ర ముందేగానే గాజువాకలో కత్తులు కొన్నట్లు సమాచారం. మౌనిక శరీరాన్ని మూడు భాగాలుగా ముక్కలు చేసి రెండు భాగాలు ఫ్రిజ్‌లో ఉంచి



తలభాగం విశాఖ దారపాలెంలో పడేసిన తెలిసింది. నిన్న రాత్రి మౌనిక తల, ఆమె ఫోన్ దారపాలెం తోటల్లో తగలబెట్టినట్లు తెలిసింది. హత్య చేసిన తర్వాత రవీంద్ర రక్తపు మరకలు కడిగి, వాసన రాకుండా సెంట్ కొట్టినట్లు సమాచారం. హత్య అనంతరం స్నేహితుడికి ఫోన్ చేసి విషయం చెప్పి అతని సూచన మేరకు పోలీసులకు లొంగిపోయినట్లు

# నెరవేరబోతున్న పేదల సొంతింటి కల

**లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించబోతున్న సీఎం**

**నేడు గృహ ప్రవేశం చేయబోతున్న లక్ష మంది టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు**

**కాలనీల్లో పూర్తైన ఇళ్లల్లో మరో లక్షన్నర మంది గృహ ప్రవేశాలు**

**పేదలతో సామూహిక గృహప్రవేశాలు చేయించబోతున్న సీఎం చంద్రబాబు**



పేదల కలల సౌధం కొద్దిగంటల్లో సాక్షాత్కరించబోతోంది. ఒకటి రెండు కాదు, ఏకంగా లక్ష మంది టిడ్కో ఇళ్ల సముదాయాల్లో అడుగుపెట్టబోతున్నారు. కాలనీల్లో పూర్తైన ఇళ్లల్లో మరో లక్షన్నర మంది గృహ ప్రవేశాలు చేయబోతున్నారు. ఎన్నోఏళ్ల నిరీక్షణకు తెరదించి సొంతింటి కల సాకారం చేసుకుంటున్న పేదల సంబరంలో సీఎం చంద్రబాబు స్వయంగా పాల్గొంటున్నారు. తిరుపతి జిల్లాలో లబ్ధిదారులతో నేడు గృహప్రవేశాలు చేయించబోతున్నారు.నెరవేరబోతున్న పేదల సొంతింటి కలకూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే: కూటమి ప్రభుత్వం పేదలకు నేడు లక్ష గృహాలను అందించనుంది. 2017-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చాలా వరకూ టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణమున్న ఫ్లాట్లతో గృహ సముదాయాలు నిర్మించారు. మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు చేతికందించాల్సిన సమయంలో ప్రభుత్వం మారింది. 2019 తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లు కాలక్షేపం చేసి లబ్దిదారుల్ని ఇబ్బందులకు గురిచేసింది. ఆ పార్టీ రంగులు వేసి ఆర్భాటం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టింది. నిధులు కేటాయించి సకాలంలో పనులు పూర్తిచేసింది. సిమెంటు రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ సదుపాయం ఇలా అన్ని వసతులతో లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 నెలల్లో రెండోసారి ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. 3 లక్షల ఇళ్లను గతేడాది లబ్ధిదారులకు అప్పగించారు. ప్రస్తుతం లక్ష టిడ్కోగృహాలతో పాటు కాలనీల్లో నిర్మించిన లక్షన్నర ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తున్నారు.తిరుపతిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి : పేదల సొంతింటి కల సాక్షాత్కార వేడుకలో సీఎం చంద్రబాబు స్వయంగా పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం అమరావతి నుంచి నేరుగా తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని పుదూరుకు చేరుకుంటారు. అక్కడ లబ్ధిదార్దులతో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు చేయిస్తారు. అనంతరం వారితో మాట్లాడి ప్రజావేదిక సభలో పాల్గొంటారు. గృహ ప్రవేశాలకు సిద్ధమైన టిడ్కో ఇళ్లను మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు.ఎనిమిదేళ్ల ఎదురుచూపులకు తెర: పేదల కలల నిలయం కళ్లెదుట సాక్షాత్కరించబోతోంది. ఎనిమిదేళ్లుగా ఎంతో ఎదురు చూసి వచ్చిన నిరీక్షణకు ఈ రోజు తెరపడనుంది. కూటమి ప్రభుత్వం పేదల సంకల్పాలను నిజం చేయడానికి సిద్ధమై లక్షలాది టిడ్కో గృహాలను పేదల చెంతకు చేరవేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకత ఏమిటంటే, కేవలం ఒకటి కాదు, రెండు కాదు, మొత్తం 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో కాలనీల్లో పూర్తయిన 1.50 లక్షల ఇళ్లతో పాటు, కొత్తగా నిర్మించిన లక్ష టిడ్కో గృహాలు ఉన్నాయి.

# ఉపరితల ఆవర్తన ప్రభావం రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు!

**రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**

**స్వల్పంగా తగ్గనున్న ఎండ తీవ్రత - ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు**

రాయలసీమ, పరిసర ప్రాంతాలపై విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రేపు(సోమవారం), ఎల్లుండి(మంగళవారం) రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించంది. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని తెలిపింది. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు సూచించారు. ఆకస్మికంగా ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు చెట్ల కింద పొలాలు, బహిరంగ ప్రాంతాల్లో ఉండరాదని హెచ్చరించారు.మరోవైపు రేపు విజయనగరం జిల్లా బాడంగి, మెరకముడిదాం, తెర్లాం, వంగర మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి, జియమ్మవలస, సీతానగరం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తు నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. ఎల్లుండి 12 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు.ఆ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు : నేడు(ఆదివారం) నెల్లూరు జిల్లా గూడూరు 42.4 డిగ్రీలు, మార్కాపురం జిల్లా నందనమారెల్ల 42.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా పెద్దపారుపూడి 42.1 డిగ్రీలు, కడప జిల్లా పొట్టిపాడులో 41.9 డిగ్రీలు, తిరుపతి జిల్లా నాగలాపురం, చిత్తూరు జిల్లా సింధురాజపురంలో 41.7 డిగ్రీలు, విజయనగరం జిల్లా రాజాంలో 41.2, పల్నాడు జిల్లా నూజెండ్ల, ప్రకాశం జిల్లా కొండపి, నంద్యాలలో 40.8, తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 40.4 డిగ్రీలు, కర్నూలు జిల్లా తోవిలో 40.2 డిగ్రీలు, శ్రీకాకుళం జిల్లా కొల్లివలసలో 40.1 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు.తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు : మరోవైపు రాష్ట్రంలో



ఎండ మండిపోతోంది. నిన్న(శనివారం) అత్యధికంగా మార్కాపురం జిల్లా బొట్లగూడూరులో 42.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతి జిల్లా రేణిగుంటలో 42, చిత్తూరు జిల్లా నగరిలో 41.2, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 48 ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. అలాగే ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

# 200 దాటితే కరెంట్ బిల్లు మొత్తం కట్టాల్సిందే


**ఎప్పటికప్పుడు ఇలా చెక్ చేస్తూ ఆదా చేసుకోండి**

**ఎండల తీవ్రతతో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్**

**వేసవిలో ఎక్కువవుతోన్న విద్యుత్తు వినియోగం**

**200 యూనిట్లకు ఒక్క యూనిట్ దాటినా మొత్తం బిల్లు చెల్లించాల్సిందే**

**అలా కావొద్దంటే పలు జాగ్రత్తలు అవసరం**



వేసవి కాలం ప్రారంభం కావడంతో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. రాబోయే రెండు నెలల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో విద్యుత్తు వినియోగం భారీగా పెరుగుతోంది. ముఖ్యంగా ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌ల వినియోగం పెరగడం వల్ల విద్యుత్తు డిమాండ్ గణనీయంగా అధికమవుతోంది. ఈ పరిస్థితిలో విద్యుత్తును సద్వినియోగం చేసుకోవడం, పొదుపు చేయడం ప్రతి వినియోగదారుడి బాధ్యతగా మారింది.

**గృహజ్యోతి పథకం – పరిమితి దాటితే భారమే :** ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందుతోంది. అయితే ఈ పరిమితిని ఒక్క యూనిట్ దాటినా మొత్తం బిల్లు చెల్లించాల్సి వస్తుంది. అందువల్ల వినియోగదారులు తమ వినియోగాన్ని కచ్చితంగా నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. చిన్న నిర్లక్ష్యం వల్ల భారీ బిల్లు భారం పడే అవకాశముంది.

**రెండు నెలల్లోనే 201 మంది పథకం నుంచి బయటకు :** ఇటీవల జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే సుమారు 201 మంది లబ్ధిదారులు 200 యూనిట్ల పరిమితిని దాటడం వల్ల గృహజ్యోతి ప్రయోజనం కోల్పోయారు. మార్చి నెలలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది వినియోగదారులు జాగ్రత్తలు పాటించకపోతే ఎదురయ్యే పరిస్థితిని స్పష్టంగా చూపిస్తోంది.

**వినియోగాన్ని తెలుసుకోవడానికి సులభ మార్గాలు :** ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సాంకేతికతతో వినియోగదారులు తమ విద్యుత్తు వినియోగాన్ని సులభంగా తెలుసుకోవచ్చు. టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని 'సెల్ఫ్ మీటర్ రీడింగ్' ఆప్షన్‌ను ఉపయోగించాలి. మీటర్ రీడింగ్‌ను ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే, ఆ రోజు వరకు వినియోగించిన యూనిట్లకు సంబంధించిన వివరాలు అందుతాయి. ఈ విధానం ద్వారా వినియోగాన్ని నియంత్రించుకోవడం సులభమవుతుంది. అలాగే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అధికారిక వెబ్‌సైట్ ద్వారా సకాలంలో బిల్లులు చెల్లించడం వల్ల అదనపు ఛార్జీలు, ఆలస్య రుసుములను తప్పించుకోవచ్చు.

# ఆన్‌లైన్‌లో మాటు వేసి ఉగ్రవాద నెట్‌వర్క్‌లోకి లాగారు

**టెర్రర్ లింక్ కేసులో విస్తుపోయే నిజాలు**

**విజయవాడ ఉగ్రమూలాల కేసులో వెలుగులోకి విస్తుపోయే వాస్తవాలు**

**సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షణ**

**నేరుగా పరిచయం లేనివారందరితో దేశవ్యాప్త నెట్‌వర్క్ ఏర్పాటు**



విజయవాడ ఉగ్రమూలాల కేసులో నమ్మలేని నిజాలు బయటపడుతున్నాయి. చిన్నాచితకా ఉద్యోగాలు చేసుకుంటూ జీవనాన్ని సాగించే కొద్దిమంది వ్యక్తుల బలహీనతలను అవకాశంగా చేసుకుని విదేశీ హ్యాండర్లు జిహాదీ, ఉగ్రవాద భావజాలం వైపు వారిని ఆకర్షించారు. అనంతరం సామాజిక మాధ్యమాల్లో వారితో ఉగ్ర సమాచారాన్ని వ్యాప్తి చేయిస్తున్నారు. ఈ విషయంపై నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ అధికారులు నిందితులను అరెస్ట్ చేశారు.సామాజిక మాధ్యమాల్లో యువతకు గాలం: హైదరాబాద్‌లోని చంచల్‌గూడకు చెందిన సైదా బేగం వంట మనిషిగా పనిచేసేది. ఆమె భర్త ఇమ్రాన్‌ఖాన్ నాలుగేళ్ల క్రితం చనిపోయారు. అప్పటి నుంచి తన ఏడేళ్ల కుమారుడితో కలిసి తల్లిదండ్రుల వద్ద సైదా బేగం ఉంటోంది. తనను, తన కుమారుడిని ప్రేమతో చూసుకునే తన వర్గానికి చెందిన వ్యక్తి కోసం సామాజిక మాధ్యమాల్లో తరచుగా అన్వేషించేది. అందుకుగాను 'సైదా బేగం 75' పేరిట ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తెరచి తరచుగా పోస్టులను పెట్టేది. ఈ క్రమంలో పలువురికి రిక్వెస్ట్‌లను పంపుతూ వాటిని యాక్సెప్ట్ చేసిన వాళ్లతో చాటింగ్ చేసేది. ఈ నేపథ్యంలోనే ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వారు ఆమెను ఈ నెట్‌వర్క్‌లోకి దించినట్లు ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.అంతేకాకుండా బిహార్ రాష్ట్రంలోని దర్భంగా ప్రాంతానికి చెందిన షాద్మాన్ దిల్‌కష్ అనే వ్యక్తిని ఈ ఉగ్రవాద లింకుల్లోకి లాగారు. ఇతని తల్లిదండ్రులిద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అతన్ని వైద్యుడిగా చూడాలనేది వారి లక్ష్యం. అందుకు అనుగుణంగా దిల్‌కష్‌ను తమ తల్లిదండ్రులు నీట్ శిక్షణ నిమిత్తం పట్నాకు పంపించారు. అయితే నీట్ తొలి ప్రయత్నంలో విఫలమైన దిల్‌కష్ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండేవాడు.సరిగ్గా ఈ సమయంలోనే విదేశీ హ్యాండ్లర్ల ఉచ్చులోకి దిల్‌కష్ వెళ్లిపోయాడు. దాంతో చదువును గాలికొదిలేసి షాద్మాన్ రైట్స్ పేరిట ఇన్‌స్టాగ్రామ్‌లో జిహాదీ, ఉగ్రవాద సాహిత్యాన్ని పోస్టు చేస్తూ తనలాగే ఉన్న మరికొంతమందిని ఆకర్షించేవాడు. అదే విధంగా బెన్‌ఎక్స్.కామ్ అనే గ్రూపులో నమోదై భారతదేశంలోని ఆత్మాహుతి దాడులకు ప్రణాళికలను రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది.ఇస్లామిక్ రాజ్య ఏర్పాటే లక్ష్యంగా: దిల్లీకి చెందిన లక్కీ అహ్మద్ పదో తరగతి వరకూ చదివి మానేశాడు. తండ్రితో పాటు పెయింటింగ్ పనులకు వెళ్తుండేవాడు. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్‌లో చురుగ్గా ఉండే లక్కీ విదేశీ హ్యాండ్లర్లు ఇచ్చే ఆదేశాలతో ఉగ్రవాద నెట్‌వర్క్‌కు సంబంధించి బెన్‌ఎక్స్ గ్రూప్‌కు అడ్మిన్‌గా వ్యవహరించేవాడు. దీని ప్రకారం ఇందులో జిహాద్ కోసం యువతను ఈ గ్రూపులో నియమించడం, ఐసిస్ జెండాను ప్రదర్శించడం చేసేవాడు.భారత్‌లో ఇస్లామిక్ రాజ్యం ఏర్పాటు లక్ష్యంగా లక్కీ అహ్మద్ చురుకుగా పనిచేసేవాడు. భారత్‌పై వ్యతిరేకతను తన పోస్టుల్లో స్పష్టంగా వ్యక్తపరిచేవాడు. దీనికితోడు తీవ్రవాదుల ఫోటోలకు బదులుగా తన ముఖాన్ని అతికించుకుని లక్కీ అహ్మద్ కత్తి పట్టుకున్న ఫొటోలను పోస్టు చేసినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.బిహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా రఫీగంజ్‌కు చెందినటువంటి యువకుడు సీనియర్ ఇంటర్ చదువుతున్నాడు. ఈ యువకుడు ఆన్‌లైన్ గేమ్స్‌కు ఆకర్షితుడై చివరకు విదేశీ హ్యాండ్లర్ల వలలో చిక్కాడు. దాంతో అతను ఆన్‌లైన్‌లో పెయిడ్ గేమ్స్ ఆడేందుకు అవసరమైన సబ్‌స్క్రిప్షన్ మొత్తం వాళ్లే చెల్లించి ఆ బాలుడికి లాగిన్ క్రెడెన్షియల్స్ ఇచ్చారు. అక్కడితో ఆగకుండా అతని ద్వారా చివరకు జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల సమాచారాన్ని సైతం వ్యాప్తి చేయించారు.సామాజిక మాధ్యమాల్లో విస్తృత వ్యాప్తి: విజయవాడ నగరంలోని ఓలా, ర్యాపిడో, ఉబర్ బైక్ రైడర్‌గా పనిచేసుకునే మహమ్మద్ రహమతుల్లా అబూ బకర్ అల్ బాగ్దాది, షరీఫ్ ఇస్రార్ అహ్మద్, జకీర్ నాయక్‌తో పాటు అంతర్జాతీయ ఉగ్రవాద నాయకుల విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన వీడియోలన్నీ సీనియర్ ఇంటర్ చదివిన యువకుడు చూసేవాడు. అక్కడితో ఆగకుండా వీటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తుండేవాడు. ఈ విధంగా విదేశీ హ్యాండ్లర్లు అతడిని వారి నియంత్రణలో ఉంచారు. అలా ఐసిస్ ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన బెన్‌ఎక్స్ కామ్ ఇన్‌స్టాగ్రామ్ గ్రూపులో చేర్పించి అతనితో జిహాదీ, ఉగ్రవాద సమాచారాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేవారు.విజయవాడ నగరంలోని ఆటోనగర్‌లో లేజర్ మార్కింగ్ పనులను చేసుకునేటటువంటి మహ్మద్ దానిష్, బిర్యానీ పాయింట్‌లో క్యాషియర్‌గా పనిచేసుకునే మిర్జా సొహైల్ బేగ్‌లను రహమతుల్లా షరీఫ్ ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌లోకి లాగారు. వీరితో పాటు అల్-మాలిక్ యూత్ ఇస్లామిక్ కమిటీ పేరిట ఒక గ్రూపును సైతం ఏర్పాటు చేసుకున్నారు. ఇక కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన అబ్దుల్ సలాం లారీడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతను పీస్‌ఆఫ్‌మైండ్ 56 పేరిట ఇన్‌స్టాగ్రామ్‌లో ఖాతాను తెరిచుకుని యాక్టివ్‌గా సోషల్ మీడియాలో వ్యవహరించేవారు. దాంతో ఇతని పోస్టులను గమనించిన విదేశీ హ్యాండ్లర్లు ఉగ్రవాద లింకుల్లోకి ఆకర్షించారు. ఆ తర్వాత అబ్దుల్ సలాంను బెన్‌ఎక్స్ కామ్ గ్రూపులో చేర్పించి అతనితో జిహాదీ, ఉగ్రవాద సమాచారాన్ని వ్యాప్తి చేసేవారని పోలీసుల దర్యాప్తులో రుజువైంది.దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌లు ఏర్పాటు: రాజస్థాన్ రాష్ట్రంలో జోధ్‌పుర్‌కు చెందినటువంటి జిషాన్ షరీఫ్ ఇస్రార్ అహ్మద్, జకీర్ నాయక్ అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థల నాయకుల విద్వేషపూరిత ప్రసంగాల వీడియోలను చూసేవాడు.సామాజిక మాధ్యమాల్లో తమ పిల్లలు ఏం చేస్తున్నారో వారి వారి తల్లిదండ్రులకు కనీస అవగాహన లేదు. పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్లినప్పుడే విషయం తెలిసి చివరకు గుండెలు బాదుకుంటూ లబోదిబోమనడం విచారకరం. వీరి ఉన్మాదం తీవ్ర స్థాయిలో పేట్రేగిపోయింది. చివరకు ఆత్మాహుతి దాడులకు సిద్ధమైన ఈ ఉగ్రవాద లింకులను సీఐ సెల్ ప్రాథమిక విచారణ స్థాయిలోనే గుర్తించి అడ్డుకట్ట వేసింది. లేకపోతే ఊహించని విధంగా తీవ్రమైన నష్టం జరిగేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

**పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు**

**కేంద్ర మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యుడిగా ఉన్న చెల్లూరి నారాయణరావు**

**విజయవాడ పోలీసులకు ఎదుట లొంగిపోయిన అగ్రనేత**

**వివరాలను అధికారికంగా వెల్లడించనున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా**

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న విజయవాడ పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరితో సహా ఏవోబీ స్పెషల్ జోనల్, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందినటువంటి మరికొందరు మావోయిస్టులు సైతం పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. ఈ వివరాలను నేడు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అధికారి కంగా వెల్లడించనున్నారు .మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా సోమన్న: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రాంతానికి చెందినటువంటి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు గత 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989వ సంవత్సరంలో పీపుల్స్ వార్‌లో చేరిన క్రమంగా నారాయణరావు అంచెలంచెలుగా ఎదిగారు. దాంతో అచిరకాలంలోనే మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా గుర్తింపు పొందారు.ముఖ్యంగా ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో చెల్లూరి నారాయణరావు కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గత సంవత్సరం జూన్‌లో అల్లూరి జిల్లాలో జరిగినటువంటి ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ ప్రాణాలను కోల్పోయారు. దాంతో ఉదయ్ స్థానంలో చెల్లూరి నారాయణరావు బాధ్యతలను తీసుకున్నారు. ఎన్నో మావోయిస్టు ఆపరేషన్లను నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్, ఒడిశాల్లో అనేక కేసులు: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న నారాయణరావుపై ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఎన్నో కేసులు నమోదయ్యాయి. దాంతో ఈ రెండు రాష్ట్రాల్లోనూ చెల్లూరి నారాయణరావుపై భారీ నగదుతో రివార్డులున్నాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో దాదాపు మావోయిస్టు పార్టీ అగ్రనేతలంతా కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే చేపట్టిన ఎన్‌కౌంటర్లలో ప్రాణాలను కోల్పోయారు. ఇందులో మరికొంతమంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరి నారాయణరావు లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో ఏపీకి చెందిన వారు ఒకరిద్దరు మినహాయిస్తే దాదాపు ఇంకెవరూ లేరని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. దీంతో ఏవోబీలోనూ మావోయిస్టు పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినట్టేనని అధికారులు పేర్కొన్నారు.



# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..






రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

‘సుగంధ ద్రవ్యాల రాణి’గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను ‘సుగంధ ద్రవ్యాల రాణి’గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.



### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య



# ఈ పనులు పూర్తి చేయండి

## లేదంటే భారీ పెనాల్టీలు తప్పవు!




ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం వచ్చేసింది. ప్రతి ఏటా మార్చి 31 అనేది కేవలం ఒక తేదీ మాత్రమే కాదు, పన్ను చెల్లింపుదారులు , సామాన్య ప్రజలకు అది ఒక కీలకమైన డెడ్ లైన్ ఈ లోపు కొన్ని ముఖ్యమైన ఆర్థిక పనులు పూర్తి చేయకపోతే, ఏప్రిల్ 1 నుండి మీరు భారీ జరిమానాలు చెల్లించడమే కాకుండా, పన్ను ఆదా చేసే అవకాశాలను కూడా కోల్పోతారు.పాత తప్పులను సరిదిద్దుకోండిమీరు గతంలో ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేయడంలో ఏవైనా పొరపాట్లు చేసినా లేదా ఆదాయాన్ని చూపకపోయినా, వాటిని సరిదిద్దుకోవడానికి 'అప్‌డేటెడ్ ఐటీఆర్' ఫైల్ చేయడానికి మార్చి 31, 2026 ఆఖరి అవకాశం. బడ్జెట్ 2025 ప్రకారం, ఆర్థిక సంవత్సరం 2020-21 2021-22)కి సంబంధించిన రిటర్న్లను అప్‌డేట్ చేయడానికి ఇదే చివరి గడువు.పెనాల్టీలు: మీరు ఎంత ఆలస్యం చేస్తే అంత ఎక్కువ అదనపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 12 నెలల్లోపు అయితే 25%, 24 నెలల్లోపు 50%, , 48 నెలల వరకు అయితే ఏకంగా 70% అదనపు పన్ను పడుతుంది. కాబట్టి స్వచ్ఛందంగా తప్పులు సరిదిద్దుకోవడం ఉత్తమం.ఐటీఆర్ దాఖలు, జరిమానాలుఆర్థిక సంవత్సరం 2026-27 కోసం ఐటీఆర్ దాఖలు చేయడానికి గడువు ఉన్నప్పటికీ, పాత బాకీలు ఉంటే మార్చి 31 లోపు క్లియర్ చేసుకోవాలి. గడువు దాటిన తర్వాత రిటర్న్ ఫైల్ చేస్తే, మీ ఆదాయం రూ. 5 లక్షల పైన ఉంటే రూ. 5,000 పెనాల్టీ, రూ. 5 లక్షల లోపు ఉంటే రూ. 1,000 పెనాల్టీ పడుతుంది.పాన్ కార్డ్ కొత్త నిబంధనలుపాన్ కార్డ్ విషయంలో ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి నిబంధనలను కఠినతరం చేస్తోంది.సులభమైన దరఖాస్తు: కేవలం ఆధార్ కార్డుతో పాన్ దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31 ఆఖరి తేదీ. ఏప్రిల్ 1 నుండి డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్ కోసం పాస్‌పోర్ట్ లేదా 10వ తరగతి సర్టిఫికేట్ వంటి అదనపు పత్రాలు తప్పనిసరి.అధిక విలువ లావాదేవీలు: ఏప్రిల్ నుండి కొత్త నిబంధనల ప్రకారం.. రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు లావాదేవీలు, రూ. 5 లక్షల కంటే ఎక్కువ విలువైన వాహనాల కొనుగోలు, , రూ. 20 లక్షల కంటే ఎక్కువ ప్రాపర్టీ లావాదేవీలకు పాన్ తప్పనిసరి అవుతుంది.ఆఫీసులో పెట్టుబడి ఆధారాలు మీరు మీ కంపెనీకి ఇంకా ఇన్వెస్ట్‌మెంట్ ప్రూఫ్స్ సబ్మిట్ చేయలేదా? అయితే వెంటనే చేసేయండి. మార్చి 31 లోపు మీరు ఎల్ఐసీ , పీఎఫ్ , హెచ్ఆర్‌ఏ రిసీప్టులు లేదా హోమ్ లోన్ సర్టిఫికేట్లు అందజేయకపోతే, మీ శాలరీ నుండి భారీగా టీడీఎస్ కట్ అవుతుంది. దీనివల్ల ఏప్రిల్ నెలలో మీ చేతికి వచ్చే జీతం తగ్గే అవకాశం ఉంది.మార్చి 31ని కేవలం ఒక ఫార్మాలిటీగా చూడకండి. ఇది మీ ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి , అనవసరమైన చట్టపరమైన చిక్కుల నుండి తప్పించుకోవడానికి ఒక సువర్ణావకాశం. ఈ డెడ్ లైన్ లోపు మీ పనులన్నీ చక్కబెట్టుకుని కొత్త ఆర్థిక సంవత్సరంలోకి ధైర్యంగా అడుగుపెట్టండి.

# ముదురుతున్న యుద్ధం! ఊహించని స్థాయిలో ఆయిల్ రేట్లు పెరగనున్నాయా



ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ఇప్పుడు ఒకటే ఆందోళన.. అదే ఇరాన్ యుద్ధం. ఈ యుద్ధం వల్ల కలిగే నష్టం కేవలం ధరల పెరుగుదలకే పరిమితం కాదని, ఇది ప్రపంచ సరఫరా వ్యవస్థనే కుప్పకూల్చగలదని ప్రపంచంలోని దిగ్గజ చమురు , గ్యాస్ కంపెనీల సీఈఓలు హెచ్చరిస్తున్నారు. హ్యూస్టన్‌లో జరిగిన 'సెరా వీక్' కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎగ్జిక్యూటివ్‌లు వెల్లడించిన విషయాలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.హోర్ముజ్ జలసంధి మూసివేత.. ఒక ఆర్థిక దిగ్బంధనంప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన 'హోర్ముజ్ జలసంధి' ప్రస్తుతం మూతపడటంతో సరఫరా వ్యవస్థకు పెద్ద దెబ్బ తగిలింది. కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ సీఈఓ షేక్ నవాఫ్ అల్-సబా మాట్లాడుతూ.. ఈ పరిస్థితిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థను 'బందీ'గా మార్చడంగా అభివర్ణించారు. ఇది కేవలం గల్ఫ్ దేశాలపై దాడి మాత్రమే కాదని, దీనివల్ల కలిగే 'డొమినో ఎఫెక్ట్' ప్రపంచ సరఫరా గొలుసు మొత్తాన్ని అతలాకుతలం చేస్తుందని హెచ్చరించారు.80 నుండి 100 లక్షల బ్యారెళ్ల సరఫరాకు గండికొనోకో ఫిలిప్స్ ( సీఈఓ ర్యాన్ లాన్స్ ఈ సంక్షోభం యొక్క తీవ్రతను గణాంకాలతో వివరించారు. రోజుకు 80 లక్షల నుండి కోటి బ్యారెళ్ల చమురు , ప్రపంచ ఎల్ఎన్‌జి మార్కెట్‌లో ఐదవ వంతు వాటాను ఒక్కసారిగా మార్కెట్ నుండి తొలగిస్తే, దాని పరిణామాలు ఊహకందని విధంగా ఉంటాయని ఆయన అన్నారు. మార్కెట్లు ప్రస్తుతం ఈ నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమవుతున్నాయని, యుద్ధం ముగిసిన తర్వాత కూడా సరఫరాను పునరుద్ధరించడానికి చాలా సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు.1973 నాటి చమురు సంక్షోభం మళ్లీ రానుందాప్రముఖ స్వతంత్ర విశ్లేషకుడు పాల్ సాంకీ ఈ పరిస్థితిని 1973 నాటి అరబ్ చమురు ఆంక్షలతో పోల్చారు. అప్పట్లో చమురు ధరలు ఒక్కసారిగా పెరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశాయి. ఇప్పుడు హోర్ముజ్ జలసంధి మూతపడటం అంతకంటే భయంకరమైన 'ఆయిల్ షాక్'కు దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆసియా , యూరోప్ దేశాల్లో ఇంధన కొరత తీవ్రమయ్యే అవకాశం ఉంది.వైట్ హౌస్ శాంతి వచనాలు.. కంపెనీల ఆందోళనలుఒకవైపు అమెరికా ప్రభుత్వం (ట్రంప్ యంత్రాంగం) ఈ అంతరాయం తాత్కాలికమేనని, పరిస్థితి అదుపులోనే ఉందని చెబుతున్నప్పటికీ, చమురు కంపెనీలు మాత్రం తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. డ్రోన్ దాడుల భయంతో ఖతార్‌లోని తమ ఎల్ఎన్‌జి కేంద్రాల నుండి సిబ్బందిని ఖాళీ చేయించాల్సి వచ్చిందని కంపెనీలు వెల్లడించాయి. ఇది కేవలం హెడ్ లైన్స్ కోసం పెరిగే ధరల గురించి మాత్రమే కాదు, క్షేత్రస్థాయిలో ఉన్న చమురు మౌలిక సదుపాయాలు , సిబ్బంది ప్రాణాలకు సంబంధించిన సమస్య అని సీఈఓలు ఘోషిస్తున్నారు.ముగింపుగా చూస్తే.. ఇరాన్ యుద్ధం వల్ల ఆయిల్ ధరలు పెరగడం అనేది కేవలం ప్రారంభం మాత్రమే. సరఫరాలో ఏర్పడే ఈ భారీ లోటు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, చివరికి అది ప్రతి వస్తువు ధరపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

# పీవీసీ ఆధార్ కార్డ్ ప్రతి ఒక్కరికీ అవసరమా

## అసలు నిజం ఇదీ!




నేటి కాలంలో భారతీయ పౌరుడికి అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రం బ్యాంక్ ఖాతా తెరవాలన్నా, కొత్త సిమ్ కార్డ్ తీసుకోవాలన్నా, చివరకు పిల్లలను స్కూల్లో చేర్పించాలన్నా ఆధార్ లేనిదే పని జరగదు. అయితే, ఇటీవల కాలంలో చాలా మంది తమ పాత పేపర్ ఆధార్ కార్డుకు బదులుగా ఏటీఎం కార్డులా ఉండే పీవీసీ ఆధార్ కార్డులను తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో, అసలు ఈ పీవీసీ కార్డు అందరికీ అవసరమా పాత కార్డు చెల్లదాఅనే సందేహాలు చాలా మందిలో ఉన్నాయి.ఆధార్: అత్యంత కీలకమైన పత్రంభారతదేశం అంతటా ఆధార్ కార్డు ప్రాథమిక గుర్తింపు చిరునామా ధృవీకరణ పత్రంగా పనిచేస్తుంది. ప్రభుత్వ పథకాల నుండి ప్రైవేట్ సేవల వరకు ప్రతిచోటా ఇది ఆమోదించబడుతుంది. అందుకే దీనిని భద్రంగా ఉంచుకోవడం మన బాధ్యత.పీవీసీ ఆధార్ కార్డ్ అంటే ఏమిటిపీవీసీ ఆధార్ కార్డ్ అనేది ప్లాస్టిక్ తో తయారైన కార్డు. ఇది చూడటానికి క్రెడిట్ కార్డ్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లాగా ఉంటుంది. దీనిపై క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్ వంటి అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయి. ఇది నీటిలో తడిసినా పాడవదు ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది.పీవీసీ కార్డు తీసుకోవడం తప్పనిసరాచాలా మంది అడుగుతున్న ప్రశ్న.. పీవీసీ కార్డు లేకపోతే పాత కార్డులు పని చేయవా అని. నిజానికి, పీవీసీతీసుకోవడం అస్సలు తప్పనిసరి కాదు. ఇది కేవలం మీ సౌకర్యం కోసం మాత్రమే. మీ దగ్గర ఉన్న పాత పేపర్ ఆధార్ లెటర్ అయినా లేదా నెట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న ఇ-ఆధార్ అయినా సమానంగా చెల్లుతాయి.అన్ని రకాల ఆధార్ కార్డులు సమానమే!యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టంగా చెప్పిన దాని ప్రకారం.. కింది రూపాల్లో ఉన్న ఆధార్ కార్డులన్నీ అన్ని చోట్లా ఆమోదించబడతాయి..ఆధార్ లెటర్: పోస్ట్ ద్వారా వచ్చే పేపర్ ఆధార్. ఆన్‌లైన్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న పిడిఎఫ్ ఫైల్. మొబైల్ యాప్‌లో ఉండే డిజిటల్ ఆధార్.పీవీసీ ఆధార్: స్మార్ట్ కార్డు రూపంలో ఉండే ఆధార్.వీటిలో మీరు దేనిని ఉపయోగించినా ఎవరూ తిరస్కరించడానికి వీలు లేదు.పీవీసీ కార్డు వల్ల ఉపయోగాలు ఏంటి?మరి ప్రజలు పీవీసీ కార్డు వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నారంటే.. ఇది జేబులో పెట్టుకోవడానికి సులభంగా ఉంటుంది. పేపర్ ఆధార్ అయితే త్వరగా చిరిగిపోవడం లేదా నలిగిపోవడం జరుగుతుంది. పీవీసీ కార్డు అయితే పర్స్ లో భద్రంగా ఉంటుంది ఎక్కువ కాలం కొత్తదానిలా కనిపిస్తుంది.ఒకవేళ మీరు పీవీసీ కార్డు కావాలనుకుంటే, ఆధార్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా రూ. 50 చెల్లించి ఆర్డర్ చేయవచ్చు. బయట మార్కెట్‌లో ప్రైవేట్ వ్యక్తుల దగ్గర చేయించుకునే కార్డుల కంటే, ప్రభుత్వం ఇచ్చే కార్డులే ఎక్కువ సురక్షితం.ముగింపుగా.. మీ దగ్గర ఇప్పటికే ఆధార్ కార్డు ఉండి, అది సురక్షితంగా ఉంటే కొత్తగా పీవీసీ కార్డు తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ మన్నిక స్టైల్ కోసం కావాలనుకుంటే మాత్రం నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

# ఆర్థిక సంవత్సరం చివరి రోజున... కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**మధ్యప్రాచ్య ఉద్రిక్తతలతో భారీగా పతనమైన సూచీలు**

**1,635 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**

**కీలకమైన 22,500 మార్క్ దిగువకు చేరిన నిఫ్టీ**

**బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు**


**టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ మినహా దాదాపు అన్ని షేర్లు నష్టాల్లోనే!**



ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి.సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,635.67 పాయింట్లు నష్టపోయి 71,947.55 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 488.20 పాయింట్లు పతనమై 22,331.40 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన 22,500 మద్దతు స్థాయిని కోల్పోవడం మార్కెట్‌లో మరింత బలహీనతకు సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. 22,500-22,600 స్థాయి నిఫ్టీకి తక్షణ నిరోధకంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు.ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి. సెన్సెక్స్ ప్యాక్‌లో టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ మాత్రమే లాభపడగా.. బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి.లార్జ్‌క్యాప్ షేర్లతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.68 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.66 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్ దాడులు విస్తరించడం, ఘర్షణల్లోకి హౌతీలు ప్రవేశించడం, అమెరికా బలగాల మోహరింపు వంటి పరిణామాలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయని, దీంతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వేదాంత సంచలన నిర్ణయం

## ఐదు స్వతంత్ర కంపెనీలుగా అనిల్ అగర్వాల్ సామ్రాజ్యం విభజన!




ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం వేదాంత గ్రూప్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని పునర్వ్యవస్థీకరించే దిశలో భాగంగా కీలక అడుగులు వేస్తోంది. వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్ ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూ ప్రకారం.. వచ్చే నెల ప్రారంభంలో ఈ దిగ్గజ సంస్థ ఐదు వేర్వేరు లిస్టెడ్ కంపెనీలుగా విడిపోనుంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న అప్పుల భారాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా ఈ భారీ విభజన ప్రక్రియను చేపడుతున్నారు. చమురు నుంచి లోహాల వరకు విస్తరించి ఉన్న ఈ గ్రూప్ కార్యకలాపాలను విడదీయడం ద్వారా వ్యాపార సామర్థ్యాన్ని పెంచాలని యాజమాన్యం భావిస్తోంది.ఈ విభజన ప్రణాళికకు గతేడాది డిసెంబర్‌లోనే ఒక ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత.. ప్రధాన సంస్థ వేదాంత లిమిటెడ్ పేరుతోనే కొనసాగుతుంది, దీనిలో ప్రధానంగా బేస్ మెటల్స్ వ్యాపారం ఉంటుంది. మిగిలిన నాలుగు విభాగాలు స్వతంత్ర కంపెనీలుగా ఏర్పడతాయి.అవి:1. వేదాంత అల్యూమినియం2. తల్వండి సాబో పవర్3. వేదాంత స్టీల్ & ఐరన్4. మాల్కో ఎనర్జీఈ ఐదు కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్, గ్రూప్ యొక్క ప్రస్తుత విలువైన 27 బిలియన్ డాలర్లను మించిపోతుందని అనిల్ అగర్వాల్ ధీమా వ్యక్తం చేశారు. అనిల్ అగర్వాల్ నియంత్రణలో ఉండే ఒక ప్రైవేట్ మాతృ సంస్థ .. కొత్తగా ఏర్పడే ఈ ఐదు సంస్థలలో ప్రతి దానిలో సుమారు సగం వాటాలను కలిగి ఉంటుంది. దీనివల్ల గ్రూప్ మేనేజ్‌మెంట్, పెట్టుబడిదారుల మధ్య పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.అదాని గ్రూపు తర్వాత వేదాంత గ్రూపు వంతు..వైస్రాయ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు..కుప్పకూలిన షేర్లుఅదాని గ్రూపు తర్వాత వేదాంత గ్రూపు వంతు..వైస్రాయ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు..కుప్పకూలిన షేర్లువాస్తవానికి ఈ విభజన ప్రణాళికను 2023లోనే తొలిసారిగా వెల్లడించారు. అయితే, కేంద్ర ప్రభుత్వం దీనిపై కొంత ఆందోళన వ్యక్తం చేసింది. కంపెనీ విభజన జరిగితే.. తమకు రావాల్సిన బకాయిల వసూలుకు ఆటంకం కలగవచ్చని ప్రభుత్వం తొలుత భయపడింది. కానీ, ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ ఆమోదంతో ఇప్పుడు ఈ ప్రక్రియ వేగవంతమైంది. వేదాంత చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అజయ్ గోయల్ గతంలో తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నాలుగు డీమెర్జ్ యూనిట్లను మే నెల మధ్య నాటికి భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ వ్యూహాత్మక మార్పు ద్వారా గ్రూప్ తన రుణ భారాన్ని తగ్గించుకోవడమే కాకుండా, ప్రతి వ్యాపార విభాగం స్వతంత్రంగా వృద్ధి చెందేందుకు అవకాశం కల్పిస్తోంది. పెట్టుబడిదారులు తమకు నచ్చిన నిర్దిష్ట లోహ లేదా ఇంధన విభాగంలో నేరుగా పెట్టుబడి పెట్టే వీలు కలగడం ఈ విభజనలో మరో విశేషంగా చెప్పుకోవచ్చు.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి


# యూపీలో వింత ఘటన

## సామాన్యురాలి ఖాతాలోకి రూ. 10 కోట్లు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..




సాధారణంగా డబ్బు అంటే ప్రతి ఒక్కరికీ ఆశ ఉంటుంది. అయితే ఆ ఆశ కంటే నిజాయితీనే గొప్పదని ఒక మహిళ రుజువు చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి జిల్లాకు చెందిన ఒక మహిళ బ్యాంక్ అకౌంట్ లో పొరపాటున ఏకంగా రూ. 10 కోట్లు క్రెడిట్ అయ్యాయి. ఏటీఎంకు వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకున్న ఆ కుటుంబం, స్క్రీన్ మీద కనిపిస్తున్న అంకెలను చూసి కళ్లు తేలేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వార్త ట్రెండింగ్ లో ఉంది.ఏటీఎం స్క్రీన్ చూసి గుండె ఆగినంత పనైందిమెయిన్‌పురి జిల్లాకు చెందిన సీత అనే మహిళకు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా ఉంది. ఆమె కుమారుడు అరుణ్ కుమార్.. ఏటీఎం పిన్ జనరేట్ చేయడానికి , బ్యాలెన్స్ చెక్ చేయడానికి బ్యాంకుకు వెళ్ళాడు. అక్కడ స్లిప్ తీసి చూడగా.. అకౌంట్‌లో ఏకంగా రూ. 9,99,49,586 (దాదాపు పది కోట్లు) ఉన్నట్లు చూపించింది. అంత పెద్ద మొత్తాన్ని చూసి ఆ యువకుడు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వెంటనే ఇంటికి వెళ్లి తన తల్లిదండ్రులకు విషయం చెప్పాడు.మాకు రూపాయి కూడా వద్దు.. తిరిగి తీసుకోండి!ఈ వార్త తెలియగానే ఆ కుటుంబం సంబరపడలేదు, సరే కదా భయాందోళనకు గురైంది. తమది వ్యవసాయం మీద ఆధారపడే సామాన్య కుటుంబమని, ఇంత డబ్బు తమకు ఎక్కడి నుండి వచ్చిందో తెలియదని వారు వాపోతున్నారు. ఆ మహిళ సీత మాట్లాడుతూ.. "మాకు ఈ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదు. ఇది ఎవరిదో వాళ్లే వెనక్కి తీసుకోవాలి" అని నిజాయితీగా పేర్కొన్నారు. ఆమె భర్త ఫర్జాన్ కూడా స్పందిస్తూ, బ్యాంక్ తెరవగానే వెళ్లి ఈ డబ్బును తిరిగి ఇచ్చేస్తామని స్పష్టం చేశారు. వారి నిబద్ధత చూసి నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.బ్యాంకు అధికారులు ఏమంటున్నారు ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్‌గంజ్ బ్రాంచ్ అధికారులు స్పందించారు. ఇదంతా ఒక 'టెక్నికల్ ఎర్రర్' (సాంకేతిక లోపం) వల్ల జరిగి ఉండవచ్చని వారు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ మహిళకు గతంలో లోన్ అకౌంట్ ఉండటం వల్ల ఈ పొరపాటు జరిగి ఉండవచ్చని, ఆమె నేరుగా బ్యాంకుకు వచ్చి ఉంటే సమస్య ముందే పరిష్కారం అయ్యేదని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి బ్యాంకింగ్ పొరపాట్లు జరగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే ఒక సామాన్య కుటుంబం పది కోట్లు వచ్చినా ఆశపడకుండా తిరిగి ఇచ్చేయాలని అనుకోవడం నిజంగా అభినందించాల్సిన విషయం..

# 'సిమ్ బైండింగ్'పై వెనక్కి తగ్గిన కేంద్రం డిసెంబర్ వరకు గడువు పొడిగింపు!





వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌లకు, వాటి వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక ఊరట కల్పించింది. భద్రతా కారణాలతో తప్పనిసరి చేసిన 'సిమ్ బైండింగ్' నిబంధన అమలు గడువును ఈ ఏడాది డిసెంబర్ వరకు పొడిగించాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టెక్ కంపెనీలు ఎదుర్కొంటున్న సాంకేతిక సవాళ్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఒక యాప్ పనిచేయాలంటే, అది ఇన్‌స్టాల్ అయిన ఫోన్‌లోని సిమ్ కార్డుతో తప్పనిసరిగా అనుసంధానం కావడాన్నే 'సిమ్ బైండింగ్' అంటారు. గత ఏడాది నవంబర్‌లో కేంద్రం ఈ నిబంధనను తీసుకొచ్చి, 90 రోజుల్లో అమలు చేయాలని ఆదేశించింది. అయితే, దీన్ని అమలు చేయడంలో టెస్టింగ్, ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్) అప్‌డేట్స్ వంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తమకు మరింత సమయం కావాలని టెక్ కంపెనీలు కేంద్రాన్ని కోరాయి. కంపెనీల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించిన కేంద్రం, గడువును డిసెంబర్ వరకు పొడిగించేందుకు సిద్ధమైనట్లు టెలికాం శాఖ ఉన్నతాధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ గడువు పొడిగింపుతో సిమ్ బైండింగ్ నిబంధనలను పక్కాగా అమలు చేయడానికి టెక్ కంపెనీలకు తగినంత సమయం లభిస్తుంది. అదే సమయంలో కోట్లాది మంది యూజర్లకు తక్షణమే ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంటుంది.



## లెజెండ్ శరవణనన్ రెండో సినిమా.. తెలుగు ట్రైలర్ చూశారా?

తమిళనాడులో శరవణనన్ స్టోర్స్ అనే వస్త్రదుకాణ యజమానిగా గుర్తింపు తెచ్చుకున్న లెజెండ్ శరవణనన్.. నాలుగేళ్ల క్రితం తన పేరుతోనే తీసిన 'లెజెండ్' సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ప్రమోషన్ల టైంలోనే విపరీతంగా ట్రోలింగ్‌కి గురైన ఈ చిత్రం.. థియేటర్లలోకి వచ్చిన తర్వాత అంతకు మించిన విమర్శలు ఎదుర్కొంది. దీంతో ఈ హీరో ఇప్పుడు నాలుగేళ్ల గ్యాప్ తీసుకుని ఈసారి కొత్తగా 'లీడర్' మూవీతో వస్తున్నాడు. ఈ మూవీకి ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించగా.. పాయల్ రాజ్‌పుత్ హీరోయిన్‌గా చేసింది. ఆండ్రియా, శ్యామ్, లాల్ లాంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. జిబ్రాన్ సంగీతమందించాడు. ఏప్రిల్ 3న తెలుగు, తమిళంలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆదివారం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యాక్షన్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీతనం కనిపిస్తున్న ఈ మూవీ అయినా శరవణనన్‌కి హిట్ ఇస్తుందేమో చూడాలి?



## 'సైరాట్' దర్శకుడితో విజయ్ వర్మ 'మట్కా కింగ్'.. టీజర్ రిలీజ్

వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా సిరీస్ 'మట్కా కింగ్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 1960ల నాటి ముంబై నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. ఒక సాధారణ కాటన్ ట్రేడర్.. అప్పట్లో ముంబైని షేక్ చేసిన 'మట్కా' సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు, ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయి అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సిరీస్ రూపొందింది. ఇందులో విజయ్ వర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు. 'సైరాట్' సినిమా డైరెక్టర్ నాగరాజ్ మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది.

## ఎమోషనల్ లవ్ స్టోరీ.. అనకాపల్లి టీజర్ చూశారా?



విక్రమ్ సాహిదేవ్, సంధ్యా వశిష్ఠ, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో వస్తోన్న చిత్రం అనకాపల్లి. ఈ సినిమాకు తమ్మినేని ఖగేశ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి డైరెక్టర్ నక్కిన త్రినాథరావు కథ అందించారు. మూవీ ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన అనకాపల్లి టీజర్ చూస్తుంటే ప్రేమకథా చిత్రంగా ఈ మూవీని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని భవ్యశ్రీ మూవీ మేకర్స్, నక్కిన నారేటివ్స్ బ్యానర్లపై కంద్రేగుల నాయుడు, నక్కిన త్రినాథరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు దేవ్‌జాండ్ సంగీతమందిస్తున్నారు.

## ఇకపై తెలుగులో వరుస సినిమాలు చేస్తా : గోవింద్ వరాహ




ప్రణవ్ రావ్ రాణి, ప్రజక్త గైక్వాడ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గూగుల్ మై ఫ్రెండ్. ఈ చిత్రాన్ని డాలర్స్ మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దివాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. బహు భాషల్లో పలు హిట్ చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోవింద్ వరాహ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. 'గూగుల్ మై ఫ్రెండ్' సినిమాకు టి. వెంకటేష్ రెడ్డి, బి.ప్రసన్నాంజనేయులు సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, మరాఠీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, సాయి రాజేశ్, వి సముద్ర, శైలేష్ కొలను, కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాయిరాజేశ్ మాట్లాడుతూ - 'మా దర్శకుల సంఘం సభ్యులు, మా ఆత్మీయులు గోవింద్ డైరెక్ట్ చేస్తున్న గూగుల్ మై ఫ్రెండ్ మూవీ సాంగ్స్, టీజర్ ఇతర కంటెంట్ చూశాం. ఈ కంటెంట్ అంతా ప్రామిసింగ్ గా ఉంది. ఒకేసారి తెలుగు, మరాఠీ భాషల్లో ఆయన ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు మంచి రిలీజ్ కుదిరి ప్రొడ్యూసర్ కు డబ్బులు, గోవింద్‌కి పేరు రావాలని కోరుకుంటున్నా'అన్నారు. డైరెక్టర్ గోవింద్ వరాహ మాట్లాడుతూ - నేను తెలుగులో బాల, నేను నాన్న అబద్ధం, మనుషులతో జాగ్రత్త వంటి చిత్రాలు రూపొందించాను. మలయాళంలో కొన్ని చిత్రాలు రూపొందించాను. మరాఠీలో ఓ సినిమా తెరకెక్కించాను. తెలుగుతో పాటు ఇతర భాషల్లో గూగుల్ మై ఫ్రెండ్ చిత్రాన్ని రూపొందిస్తున్నాను. తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ కు ఎన్నికైన నా కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ రోజు మా మూవీ సాంగ్స్ రిలీజ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ తెలుగు ఇండస్ట్రీకి దూరమవుతున్నానేమో అనిపించిన టైమ్ లో గూగుల్ మై ఫ్రెండ్ అనే సినిమాను రూపొందిస్తున్నాను. ఇకపైనా తెలుగులో వరుసగా చిత్రాలు చేస్తాను. మా నిర్మాతలు ఇస్తున్న సపోర్ట్ వల్లే వరుసగా సినిమాలు చేయగలుగుతున్నాను. ఈ జర్నీలో నాకు సపోర్ట్ చేస్తున్న నిర్మాతలు ఏఎం రత్నం, కెకె రాధమోహన్, చిట్టూరి శ్రీనివాస్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా'అన్నారు.

## బాలయ్య-గోపీచంద్ మలినేని మూవీలో బోల్డ్ భామ... పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై పెరిగిన అంచనాలు

టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో ఒకటైన నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని జోడీ మరోసారి కలిసి వస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన తాజా అప్డేట్ మరింత హైప్‌ను పెంచుతోంది. ఈ చిత్రంలో బోల్డ్ బ్యూటీ లక్ష్మీ రాయ్ కీలక పాత్రలో నటించనున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఎంపికైన విషయం తెలిసిందే. ఇప్పుడు లక్ష్మీ రాయ్ చేరికతో సినిమాకు గ్లామర్‌తో పాటు కథలో కొత్త మలుపు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, లక్ష్మీ రాయ్ పాత్ర సినిమా సెకండ్ హాఫ్‌లో ఎంట్రీ ఇస్తుందని, కథను మలుపుతిప్పేలా బలమైన ప్రాధాన్యతతో ఉండనుందని తెలుస్తోంది. గతంలో 'అధినాయకుడు' చిత్రంలో బాలకృష్ణతో కలిసి నటించిన లక్ష్మీ రాయ్, మరోసారి ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాను నిర్మాత సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. సంగీత బాధ్యతలను ఎస్ థమన్ నిర్వహిస్తున్నారు. ఇక ఈ సినిమా గురించి దర్శకుడు గోపీచంద్ మలినేని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్... ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉంటుంది" అంటూ భారీ అంచనాలు రేకెత్తించారు. బాలకృష్ణతో మరోసారి పని చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ చిత్రం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో 111వ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ సినిమా, కథ, టెక్నికల్ వాల్యూస్, స్టార్ కాస్ట్ అన్నీ కలిసి ఒక భారీ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని టాక్. మొత్తానికి, లక్ష్మీ రాయ్ ఎంట్రీ వార్తతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## చాలా హాట్‌గా, బోల్డ్‌గా.. కాక్‌టెయిల్ 2పై కృతిసనన్ కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్ మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అదంజనియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.